జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 16 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# కర్నూలుకు ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ పర్యటనపై ఎంపీ, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- భద్రత కట్టుదిట్టం చేసిన యంత్రాంగం
- పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన పలువురు మంత్రులు

**కర్నూలు**

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం వెళ్లి అక్కడ స్వామివార్లను దర్శించుకుంటారు. మొక్కుల అనంతరం కర్నూలు చేరుకొని 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి - మిగతా3లో





## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

- ఇస్రో చీఫ్ నారాయణన్
- 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉంది
- 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుంది

# ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు



- విశాఖలో గూగుల్ డాటా సెంటర్ దేశానికే తలమానికం
- గూగుల్ పెట్టుబడుల వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర
- అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించారు
- ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్యం, వ్యసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు
- గూగుల్ ఇన్వెస్టిమెంట్‌పై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా...దేశ ఐటీ చరిత్రలోనే ఇదొక పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్‌తో మారిందని....నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ - మిగతా3లో



## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?

- ఆప్షన్ ఇవ్వలేమన్న కేంద్రం
- కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య
- "అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి

## భారత్‌పై పనిచేయని టారిఫ్

- డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు
- ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు
- అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది
- మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది



## 57 మంది అభ్యర్థులతో జేడీయూ తొలి జాబితా

- సీట్ల కేటాయింపు విషయంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌ఎడీఏ)లో తర్జన భర్జనలు
- ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు
- రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విజయ్ కుమార్ చౌదరి.. సరాయ్ రంజన్ నుంచి పోటీ చేయనున్నారు



## చంద్రబాబు దుర్మార్గాలను గట్టిగా ఎదుర్కోవాలి



- పార్టీ సంస్థాగత నిర్మాణంపై వైఎస్ జగన్ ఆలోచనలు, బ్లూ ప్రింట్‌ను మనం అమలు చేయాలి
- వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలన్నీ చిత్తశుద్ధిగా పనిచేయాలి
- "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల ఏపీలోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది.
- ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలి, ఈ దుర్మార్గాలను ఆపగలగాలి

**తాడేపల్లి**

"వైఎస్సార్‌సీపీకి 18 నుంచి 20 లక్షల మంది క్షేత్రస్థాయి క్రియాశీల నాయకత్వం ఉంది.. పార్టీ సంస్థాగత నిర్మాణంపై వైఎస్ జగన్ ఆలోచనలు, బ్లూ ప్రింట్‌ను మనం అమలు చేయాలి అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలన్నీ చిత్తశుద్ధిగా పనిచేయాలన్నారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం.. అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి సహా - మిగతా3లో

## చిత్తడి నేలల గుర్తింపు... సంరక్షణతో పర్యాటక
# అభివృద్ధికి శ్రీకారం



- ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం
- చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియలో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నాం
- సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్
- వీరాపురం, పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు
- కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు
- స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి**

'చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామ'ని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి - మిగతా3లో



## వ్యూహకర్త వ్యూహం.. సొంతింట్లో క్లిక్ అవుతుందా?

- ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు
- ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.
- సరికొత్త రాజకీయ పంథాతో బిహారీల్లో ఆశలు చిగురించే ప్రయత్నం చేస్తున్నారు పీకే

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక



- అందరం గర్వపడాల్సిన సమయం
- 20లక్షల ఉద్యోగాల సాధనకు కట్టుబడి నిరంతరం శ్రమిస్తున్నాం
- ఇకపై ప్రాజెక్టులకు సంబంధించి ప్రతివారం ఎనౌన్స్ మెంట్లు ఉంటాయి
- 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ ఎట్రాక్ట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశాం
- గూగుల్ వాళ్లకు కూడా రాష్ట్రానికి రావద్దని మెయిళ్లు పెట్టారు....
- వైసిపి రాష్ట్రానికి హానికరం... వారి వల్ల అంతా విధ్వంసమే
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

# చిత్తడి నేలల గుర్తింపు... సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి. పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానుచిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిపై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# చంద్రబాబు దుర్మార్గాలను గట్టిగా ఎదుర్కోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఇతర నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల ఏపీలోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలి, ఈ దుర్మార్గాలను ఆపగలగాలి. ఇందులో భాగంగా మనం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు చేస్తున్నాం. పార్టీ అనుబంధ విభాగాలు అన్నీ దీనిపై చిత్తశుద్ధిగా పనిచేయాలి. పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రధానంగా అనుబంధ విభాగాలు పటిష్టంగా ఉండాలని వైఎస్ జగన్ ఆలోచించి అందుకు అనుగుణంగా స్ట్రక్చర్ నిర్మించారు

**చంద్రబాబు సర్కారు దుర్మార్గాలను సమర్థంగా ఎదుర్కోవాలి: సజ్జల**

..క్షేత్రస్థాయిలో కూడా మన అనుబంధ విభాగాలు ఫోకస్డ్‌గా పనిచేయాలి. ప్రధానంగా 7 అనుబంధ విభాగాలు కీలకపాత్ర పోషించాలి. పార్టీ లైన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి అనుబంధ విభాగాలదే ప్రధాన పాత్ర. మన సొసైటీకి ఎలా మంచి చేయాలని తపన పడే నాయకుడు జగన్. మనం ఎక్కడా అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదు. మన పార్టీకి కోట్లాది మంది సైన్యం సిద్ధంగా ఉంది. అందరినీ సంఘటితం చేయాలన్న ప్రయత్నంలో భాగంగా ఈ కసరత్తు చేస్తున్నాం. మనం ఇప్పటికే మండల స్థాయి కమిటీలలో ఉన్నాం. ఇక గ్రామస్థాయికి వెళ్ళబోతున్నాం. డేటా ప్రొఫైలింగ్ చేస్తూ ముందుకెళుతున్నాం. దీనిపై అందరూ సీరియస్‌గా దృష్టిపెట్టాలి. వైఎస్సార్‌సీపీ అంటే 18 నుంచి 20 లక్షల క్రియాశీల క్షేత్రస్థాయి నాయకత్వం ఉంటుంది. వీరందరి డేటా ప్రొఫైలింగ్‌ను మనం సరిగా నమోదు చేయగలిగినప్పుడే మనం అనుకున్న ఫలితాలను అందుకోగలుగుతాం. అందుకు అందరూ సిద్ధంగా ఉండాలి, ఈ ప్రక్రియకు అవసరమైన సపోర్ట్ సిస్టమ్‌ను మనం అందుబాటులోకి తెచ్చుకోవాలి. అన్ని విభాగాల మధ్య సమన్వయం చేసుకోవాలి. పార్టీ అనుబంధ విభాగాల కమిటీల నిర్మాణంలో అలసత్వం వద్దు. ఉత్సాహం, తపన, బాధ్యతతో పనిచేయాలని ముందుకొచ్చేవారిని గుర్తించి వారికి కమిటీలలో ప్రాధాన్యతనివ్వాలి. ఏపీలో నకిలీ మద్యం ఏరులై పారుతుంది. వైఎస్ జగన్ హయాంలో డెలివరీ సిస్టమ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ చక్కగా ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తే చంద్రబాబు మాత్రం రివర్స్ పాలన సాగిస్తున్నారు. గతంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని చక్కగా చేశాం. ఇప్పుడు జరుగుతున్న రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలతో పాటు కమిటీల నియామకాలు కూడా పూర్తి చేద్దాం. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అనుబంధ విభాగాలు క్రియాశీలకంగా ఉండాలి. పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి" అని సజ్జల పేర్కొన్నారు.



# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది. ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**చాట్ లీక్... కలకలం**

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

**చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు**

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు. తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు. వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు. జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

**జోగి రమేష్ స్పందన..**

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

## ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

సంస్థను సంప్రదించి...నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్య, వ్యవసాయంలో కీలక మార్పులుఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి సంస్థల రాకతో కలిగే మేలును ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. సామాన్యులకు సైతం డేటా సెంటర్ ప్రయోజనాలేంటో తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. '30 ఏళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించినప్పుడు నాడు సమాజంలో ఆ రంగంపై ఇంత అవగాహన, చర్చ, పోటీ లేదు. కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉన్న అవకాశాలను నాడు ఊహించి ప్రణాళికలు అమలు చేశాం. దీనికోసం అనేక విమర్శలను కూడా ఎదుర్కొన్నాం. నాడు ముఖ్యమంత్రులు కంపెనీల కోసం విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందర్భాలు లేవు. అయితే విదేశాల్లో తిరిగి, దావోస్ పెట్టుబడుల సదస్సులకు వెళ్లి పరిశ్రమలు తెచ్చేందుకు పయత్నాలు చేశాం. అనేక ప్రయత్నాలతోనే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ సహా అనేక కంపెనీలను తెచ్చి ఐటీకి పునాది వేశాం. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేసింది. అనేక కంపెనీలు రావడానికి నాడు మైక్రోసాఫ్ట్ కారణం అయ్యింది. నేడు విశాఖకు వస్తున్న గూగుల్ ఏఐ డాటా సెంటర్ పెట్టుబడి కూడా అంతే ప్రభావాన్ని చూపుతుంది. విశాఖను ఐటీ హబ్‌గా చేసేందుకు మనం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక

**అమరావతి:** చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా కేవలం చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చంద్రబాబుగారు 2014-19 నడుమ ఇండియా లార్జెస్ట్ ఆటోమోటివ్ ఎఫ్ డిఐ కియా తెచ్చారు. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాస్తున్నాం. ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్ డిఐ ఇన్వెస్టిమెంట్ ఇన్ హిస్టరీ, ఎపిలో గూగుల్ 15బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుంది. అమెరికా వెలుపల గూగుల్ లార్జెస్ట్ డేటా సెంటర్ ఇది. అనేక దేశాలు, రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఎపికి వెళ్తేనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ వల్ల పెట్టుబడి పెట్టగలం, ఇబ్బంది ఉండదని గ్రహించి వారు రాష్ట్రానికి వచ్చారు. గూగుల్ రాక ఎపి గెలుపు కాదు, భారతదేశం గెలిచింది. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చినవిధంగానే... ఇప్పుడు గూగుల్ విశాఖ రూపురేఖలు మార్చబోతోంది. ఇది కేవలం ఒక్క డాటా సెంటర్ గురించి మాత్రమే కాదు. కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, రెన్యువబుల్ ఎనర్జీ, ఎఐకి సంబంధించి అనేక అనుబంధ కంపెనీలు విశాఖకు వస్తాయి. కొన్ని నివేదికల ప్రకారం దీనిద్వారా 25రెట్ల ఆర్థిక ప్రభావం ఉంటుంది. అలాంటి ఎకనమిక్ యాక్టివిటీ గూగుల్ చేయబోతోంది. ఈ ఒక్క పెట్టుబడివల్ల 1,88,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థపై అయిదేళ్లలో రూ.48వేలకోట్ల ప్రభావం చూపుతుంది.

## కర్నూలుకు ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, అలాగే కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి గారు ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అద్భుత స్వాగతం పలుకుదాం. ఇది ఆంధ్రప్రదేశ్ అభివద్ధి పట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని అన్నారు. తదుపరి, సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్‌లో అభివద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ విజయవంతం కోసం అందరూ ఒకే తాటిపై నిలిచి, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు పిలుపునిచ్చారు.

## దిశా, దశ మార్చే నవంబర్ నెల

**విశాఖపట్టణం :** నవంబర్ నెల.. ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చేలా నవంబర్ నెలలో అడుగులు పడనున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే అన్నింటికంటే ముందుగా టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అలాగే కాగ్నిజెంట్ కూడా క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే ము?ందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు. టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు. మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది.

# ఓటు చోరీ తరహాలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ...

ఇతరులు చేసిన పనికి క్రెడిట్ తీసుకోవడం చంద్రబాబుకు అలవాటే...
అంతా నా వల్లే అనడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య...
16 ఏళ్లు సీఎంగా బాబు సాధించిందేమిటి ?
ఐటీ తెచ్చింది నేనేనంటూ ప్రచారం...
బాబు హయాంలో కన్నా వైయస్సార్, కేసీఆర్ టైంలోనే పెరిగిన ఐటీ ఉత్పత్తులు...
విభజన తర్వాత కూడా బాబు రాష్ట్రానికి చేసిందేం లేదు...
వైయస్.జగన్ హయాంలో డేటా సెంటర్ ఏర్పాటు.. అనుబంధంగా ఐటీ పరిశ్రమలు ఏర్పాటుకూ షరతులు...
వైయస్.జగన్ పాలనలోనే అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాలేజీలు, సీపోర్టులు, హార్బర్లు నిర్మాణానికి శ్రీకారం...
కోవిడ్ లాంటి విపత్తులున్నా ఆగని సంక్షేమం..
విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సమూల మార్పులు...పేదవాడికి ముంగిటకే ప్రభుత్వ సేవలు...
నకిలీ మద్యం తయారీలో టీడీపీ నేతలున్నా .. అడ్డంగా బుకాయింపు...
మా పార్టీ నేతలకు నకిలీ మకిలీ అంటించే ప్రయత్నం దారుణం...
ఇది ముమ్మాటికీ చంద్రబాబు డైవర్షన్ రాజకీయమే...
హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తిన వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి




**హైదరాబాద్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** ఇతరులు చేసిన పనికి క్రెడిట్ తీసుకోవడం చంద్రబాబుకు మొదటి నుంచీ ఆలవాటేనని, ఓటు చోరీ తరహాలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ అని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడూతు అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అది ఎవరి హయాంలో జరిగినా అంతా నా వల్లే అనడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అని మండిపడ్డారు. వైయస్.జగన్ హయాంలోనే డేటా సెంటర్ కి శ్రీకారం చుట్టామన్న ఆయన.. కేవలం డేటా సెంటర్ వల్ల గరిష్టంగా ఉద్యోగాలు రావన్న ఉద్దేశ్యంతో వాటికి అనుబంధంగా ఐటీ పరిశ్రమలు కూడా ఏర్పాటుచేయాలన్న షరతులు కూడా విధించామన్నారు. టీడీపీ, చంద్రబాబు కంటే ముందు కూడా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని గుర్తించుకోవాలని సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే

## నేదురుమల్లి హయాంలో హైటెక్ సిటీ

ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పుట్టక ముందు, తాను ముఖ్యమంత్రి కాకముందు ఎలాంటి అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని మర్చిపోయి ఎక్కడ, ఏం జరిగినా అది నేను, నా వల్లే అన్న అంటూ.. తాను ఏర్పాటు చేసుకున్న నారావారి మీడియాతో ప్రమోటే చేసుకోవడం చంద్రబాబుకు అలావాటుగా మారింది. విశాఖలో డేటా సెంటర్ గురించి మాట్లాడుతూ.. దాన్ని ఎప్పుడు మెటీరియలైజ్ చేశారు, జీవో ఎప్పుడు ఇచ్చారన్నది కూడా తెలుసుకోకుండా, గతంలో ఏం జరిగిందన్నది ప్రస్తావించకుండా అంతా నా వల్లే అన్న రీతిలో మాట్లాడుతున్నారు. 1992లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారు. అది నేను కట్టానని చంద్రబాబు చెప్పుకుంటూ వచ్చాడు. 2004 తర్వాత హైదరాబాద్ ఎంత అభివృద్ధి చెందిందీ రాజశేఖర్ రెడ్డితో పాటు మిగిలిన నేతలు ఏ స్థాయిలో అభివృద్ధి చేశారన్నది ఆయన ఏ రోజూ ఆలోచన చేయడు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అభివృద్ధి అనేది ఓ నిరంతర ప్రక్రియ. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీలం సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, దామోదర సంజీవయ్య వంటి గొప్ప వ్యక్తులు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఆ టైంలో వ్యవసాయం ప్రధానం. వాళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆ పదవి నుంచి తప్పుకున్న తర్వాత కూడా మేమేం అంతా చేశామని చెప్పుకున్న పరిస్థితి లేదు. వాళ్ల హయాంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యధిక ఆహార ధాన్యాల ఉత్పత్తితో అన్నపూర్ణగా ఖ్యాతిపొందింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత, చేవెళ్ల, నెట్టెంపాడు ప్రాజెక్టులు తెలంగాణాలోనూ, ఏపీలో పోలవరం ప్రాజెక్టకు అన్ని అనుమతిలు తీసుకువచ్చారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అవుటర్ రింగ్ రోడ్డు, పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ హైవే వంటివి వైయస్ రాజశేఖర రెడ్డి తీసుకొచ్చారు. ఐటీని కూడా బూమ్ లోకి తీసుకొచ్చారు. ఇప్పుడు మా నాన్న మైక్రోసాఫ్ట్ తెచ్చాడు. నేను గూగుల్ తెచ్చానని లోకేష్ మాట్లాడుతున్నాడు. ఐటీలో కర్ణాటక రాజధాని బెంగుళూరు కాంట్రిబ్యూషన్ చాలా ఎక్కువ. వాస్తవానికి కర్ణాటకలో ఎస్ ఎస్ కృష్ణగారు, ఏపీలో చంద్రబాబు గారు ఒకేసారి ముఖ్యమంత్రి అయ్యారు. మరి ఆయన నావల్లే బెంగుళూరుకు ఐటీకి వచ్చిందని చెప్పలేదు. ఇవాళ ఐటీ ఎక్స్ పోర్ట్స్ 210 బిలియన్ డాలర్లు ఉంటే అందులో బెంగుళూరు వాటా 80 బిలియన్ డాలర్లు అంటే 40 శాతం వాటా అంటే దాదారు రూ.7లక్షల కోట్లు వస్తుంది. తర్వాత హైదరాబాద్ రూ.1.3లక్షల కోట్లు ఉంది. ఎంత తేడా ఉంది. కానీ అక్కడ ఏ నాయకుడు మేమే ఐటీకి ఆద్యులనమి మాట్లాడలేదు. ఆ తర్వాత స్థానాల్లో పుణే, చెన్నై, ముంబాయి, గుర్ గావ్ ఉన్నాయి. మరి హైదరాబాద్ కంటే ఎక్కువ కాంట్రిబ్యూషన్ చేసిన చోట్ల అక్కడ నాయకులు చంద్రబాబులా నేనే అని చెప్పుకోలేదన్న సంగతి తెలుసుకోవాలి.

## సీఎంగా చంద్రబాబు ఫెయిల్యూర్స్

దాదాపు 16 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబు పనిచేశారు. ఆయన హయాం కంటే వైయస్సార్, కేసీఆర్ హయాంలోనే ఐటీ ఎగుమతులు పెరిగాయి. ఐటీ కాకుండా ఎలక్ట్రానిక్స్ లో మనమెక్కడున్నమో చూస్తే.. మనకన్నా తమిళనాడు ముందుంది. మనం కనీసం పదో స్థానంలో కూడా లేము. ఇక మిగిలిన సర్వీస్ ఎక్స్ పోర్ట్స్ లో కూడా మనం ముందులేం. గుజరాత్ 155 మిలియన్ డాలర్లు ఉంటే, మహారాష్ట్ర 138, కర్ణాటక 113, తమిళనాడు 75 బిలియన్ డాలర్లు ఉంటే, తీర ప్రాంతం లేని తెలంగాణాలో 55 బిలియన్ డాలర్లు ఎక్స్ పోర్ట్స్ ఉంటే సుమారు వేయి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న మన రాష్ట్రంలో 24.8 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇవన్నీ సుదీర్ఘ కాలంపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీ ఫెయిల్యూర్స్ కాదా రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా మీరు మఖ్యమంత్రిగా చేసి రాష్ట్రానికి ఏం చేయకుండా కాలాన్నివృధా చేశారు. వైయస్.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరోనా వంటి విపత్తులు వచ్చినా కూడా టీసీఎస్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకున్నారు. 2021లో ఆదానీ డేటా సెంటర్ కోసం జీవో కూడా ఇచ్చాం. కేవలం డేటా సెంటర్ పెడితే దానివల్ల ఉద్యోగాలు రావు దీనివల్ల పెట్టుబడులు రూపంలో రూ. 10 నుంచి రూ.20 వేల కోట్లు పెట్టుబడులు కనిపిస్తున్నాయి, ఉద్యోగాలు 1000 లోపే ఉన్నాయి.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అనేకరకాలుగా ప్రోత్సాహకాలు ఇస్తున్న నేపథ్యంలో ఐటీ పార్క్ వంటివి అభివృద్ధి చేయాలని నిబంధనలు పెట్టి ఆదాని కి ఇవ్వడం జరిగింది.

## వైయస్.జగన్ హయాంలోనే ఆదానీ డేటా సెంటర్

ఇవాల మీ అనుకూల మీడియా ద్వారా మొత్తం చంద్రబాబే చేస్తున్నారని చెబుతున్నారు. గూగుల్ ని ఆదాని, ఎయిర్ టెల్ భాగస్వామ్యం చేస్తున్నాయి. స్ట్రాటజికల్ లొకేషన్ లో వైజాగ్ ఉన్నందున సీ కోస్ట్ లో కేబుల్ పనులు ఎయిర్ టెల్ చూస్తుంది. ఇదంతా గతంలోనే జరిగింది. ప్రాజెక్టు 1, ప్రాజెక్టు 2 పేరుతో మధురవాడలో 130 ఎకరాలు, కాపులుప్పాడ స్థలం ఇచ్చారు. డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు ఎక్కువగా రావడం లేదు కాబట్టి గరిష్టంగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్న ఐటీ పార్క్ కూడా ఏర్పాటు చేయాలని వైయస్.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాటికి శంకుస్థాపన చేస్తూ కండిషన్ కూడా పెట్టారు.

## ఓటు చోరీ తరహాలో చంద్రబాబు క్రెడిట్ చోరీ

కానీ చంద్రబాబు మాత్రం అంతా నేనే అని చెబుతారు. ఓటు చోరీ తరహాలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. ఇంకా నేనే ఫోన్ కనిపెట్టానని చెప్పడం విడ్డూరం. అఫ్రికా ఒకప్పుడు నాగిరికతకు దూరంగా ఉన్న ప్రాంతాలు.. నేడు అక్కడ కూడా టెక్నాలజీ అడ్వాన్స్ గా ఉంది. 90లో చైనాది, మన దేశానికి ఒకటే జీడీపీ, ఇవాళ పోలిక లేకుండా పోయింది. సౌత్ అమెరికా,ఆఫ్రికా దేశాలు కూడా టెక్నాలజీలో మనకంటే మందుకు పోతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో క్రమశిక్షణ ఎలా ఉంది, ప్రజలుఎలా కమిట్‌మెంట్ తో ఉంటారో అది అలవాడు చేసుకోండి. ప్రజలను ఆ దిశగా నడిపించాలి. అలా కాకుండా నిరంతరం తప్పుడు ప్రచారం చేయడం,ప్రతిపక్ష పార్టీలను నిర్లక్ష్యం చేయడం, వారిని అణగద్రొక్కడంతో పాటు ప్రజలకేం చేయకపోయినా బృందాలను ఏర్పాటు చేసి ప్రచారం చేసుకుంటూ మాఫియాలా నడిపే వ్యక్తి చంద్రబాబు. ఇది ప్రజాస్వామ్యంలో సరికాదు. నిర్దిష్టంగా ఎన్ని ఉద్యోగాలు వస్తాయని చెప్పలేని పరిస్థితి మీది. ఆసియాలో అత్యంత పెద్ద సెజ్ శ్రీసిటీ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చింది. దాన్ని వైయస్.జగన్ హయంలో మరింత ముందుకు తీసుకెళ్లారు. టీసీఎస్ లాంటి పరిశ్రమలు ఆయన హయాంలోనే వచ్చాయి. పాక్షికంగా ఏదో వస్తుందని చెప్పడం కాదు. వచ్చే దాన్ని స్వాగతించాలి.. కానీ భవిష్యత్తులో ఎంత నీరు, విద్యుత్ అవసరం, దానివల్ల మన మీద ఇంపాక్ట్స్ ఏమున్నాయన్నది ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీదే. ఎప్పటిలోగా పూర్తవుతుంది, ఎన్ని ఉద్యోగాలు వస్తాయన్నది చెప్పకుండా .. మేమే ఆద్యులం అని చెప్పుకుంటున్నారు. నిరంతరం బురద జల్లడానికే ప్రయత్నిస్తున్నారే. మేం పరిశ్రమలకు వ్యతిరేకం కాదు. మేం వైజాగ్ అయితేనే ఈ రాష్ట్రానికి ఆదాయ వనరుగా ఉంటుందని మేం చెబితే... వైజాగ్ మీద వ్యతిరేక కథనాలు రాయించారు. సునామీ వస్తుందని అంతా మునిగిపోయే చోట బిల్డింగ్ లు కడతారట అంటూ వ్యతిరేక కథనాలు రాయించారు. దుర్మార్గంగా వ్యవహరించింది మీరా ? మేమా ? మంచి ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ స్కూళ్లలో కూడా ఫౌండేషన్ స్థాయి నుంచి విద్యలో ప్రమాణాలు ఉండాలనే ఉద్దేశ్యంతో టోఫెల్ ని ప్రవేశపెట్టడం, ఇంగ్లిషు మీడియం తో డిజిటల్ క్లాసురూములు వంటివి ఏర్పాటు చేశాం. ఈ ఆలోచన చేసింది వైయస్.జగన్ మాత్రమే. అంతే తప్ప నీలా గాలికొచ్చిన క్రెడిట్ తీసుకుని అంతా నేనే అని భ్రమింపజేసే రకం కాదు. వైయస్.జగన్ హయాంలోనే నిజమైన అభివృద్ధి మీరే విజనరీ అని మీ అనుకూల పత్రికల్లో చెప్పుకోవడం చంద్రబాబుకు అలవాటు. కానీ ఆచరణలో చేసి చూపించిన వ్యక్తులు మాత్రం వైయస్.రాజశేఖర్ రెడ్డి, వైయస్.జగన్ మాత్రమే. ఉత్తరాంధ్రాలో మూలపేటతో పాటు, రామాయపట్నం, బందరు పోర్టులను వైయస్.జగన్ హయాంలో అభివృద్ధి చేసారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్భరు ఉండాలని ప్లాన్ చేశారు. సుమారు 1000 కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక వేశారు. దీనికి మీరు ఆద్యులా ? ఎన్నో ఏళ్ల నుంచి బందురు పోర్టు గురించి చంద్రబాబు హామీలివ్వడం తప్ప పని చేసిందేమీ లేదు. వైయస్.జగన్ హయాంలోనే ఈ పోర్టు నిర్మాణం కోసం నాబార్డ్ తో టై అప్ చేసి బందరు పోర్టును యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని నిర్ణయించాం. అది దాదాపు పూర్తయింది. రామాయపట్నం పోర్టులో ఒకటిరెండు నెలల్లో కార్యకలాపాలు మొదలుకానున్నాయి. ఇవన్నీ చేసింది వైయస్.జగన్ హయాంలోనే.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం..

పేదవాడి ఆరోగ్యం కోసం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 5 మెడికల్ కాలేజీలను పూర్తి చేసిన ఘనత వైయస్.జగన్ దే. మిగిలిన కాలేజీల్లో మరో 5 తరగతులకు సిద్ధంగా ఉండగా... మిగిలినవి వివిధ దశలలో నిర్మాణంలో ఉంటే... మీరు చేసిన దుష్ప్రచారం ఏమిటి ? ఒక్క మెడికల్ కాలేజీ కూడా కట్టలేదని మాట్లాడారు. ఇదా మీ విజన్ ? పోర్టుల ఏర్పాటుకు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి, 50వేల ప్రభుత్వ స్కూళ్లలో నాడు నేడు ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించి సమూలు మార్పులకు శ్రీకారం చుట్టంది కేవలం వైయస్.జగన్ మాత్రమే. నియోజకవర్గ కేంద్రాల్లోని సీహెచ్ సీలలో జిల్లా కేంద్రాల్లోని జిల్లా ఆసుపత్రుల్లో జీరో వేకెన్సీ పాలసీతో సిబ్బంది కొరత లేకుండా చూసింది కూడా వైయస్.జగన్ మాత్రమే. మీరు దేని గురించి చర్చకు వచ్చినా మేం సిద్ధమే. చంద్రబాబుది ప్రచార పిచ్చి ఏ వ్యక్తి అయినా ప్రజలకు మంచి చేయాలని తపిస్తాడే తప్ప.. మీలా ప్రచార పిచ్చితో పనిచేయడు. దావోస్ లో లక్షల కోట్ల ఒప్పందాలు అని చెప్పారు. కార్యరూపంలో ఒక్కటీ కనిపించలేదు. బాధ్యతగల ప్రజా ప్రతినిధిగా ప్రజలకు మంచి జరుగుతుంది అంటే ఎంత కష్టపడ్డానికైనా సిద్దంగా ఉంటాం. కానీ చేసే పని తక్కువ ప్రచారం ఎక్కువ చేసుకుని లక్షణం మాత్రం నీదే చంద్రబాబూ.చేయని పనికి ప్రచారం చేసుకోవడం నీ లక్షణం. మా హయాంలో విధ్వంసం జరిగిందని పదే, పదే దుష్ప్రచారం చేస్తున్నావు. వాస్తవానికి ప్రజలకు ఎవరు మంచి చేశారు ? పేదవాడి ముంగిటికే అన్ని సేవలు అందాలన్న మంచి లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వారికి అన్ని ప్రభుత్వ సేవలు అందించింది ఎవరు? ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసింది ఎవరు ? రైతులకు ఇబ్బందికి రాకుండా ఆర్బీకేల ద్వారా విత్తనం నుంచి విక్రయం వరకు వారిని చేయిపట్టుకుని నడిపించింది ఎవరు? ఎరువులు సైతం ప్రతి గ్రామంలోనూ రైతుకు అందుబాటులోకి తీసుకువచ్చింది ఎవరు? వ్యవస్థలను పూర్తిగా సామాన్యుడికి అందుబాటులోకి తీసుకొచ్చింది కేవలం వైయస్.జగన్ మాత్రమే.

## మీడియా బలంతో నెగ్గుకొస్తున్న బాబు

నారావారి మీడియా మీకున్న ఏకైక బలం. ఆ మీడియా మేనేజిమెంట్ తోనే మీరు నెగ్గుకు వస్తున్నారు. మేం అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తాం. అయితే డేటా సెంటర్ ఏర్పాటులో మా భాగస్వామ్యం కూడా ఉందన్నది ప్రజలకు తెలియాల్సిన బాధ్యత మా పై ఉంది. ఇవాల కేంద్రంతో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు వారందరినీ బైపాస్ చేసి అంతా తానే అని చెప్పుకుంటున్నాడు. 2014-19 మధ్యలో అధికారంలో ఉండి కూడా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి కావాల్సిన అనుమతులన్నీ చంద్రబాబు పెండింగ్ లో పెట్టి వెళ్లిపోతే... అన్ని అనుమతులు తీసుకొచ్చి దాని నిర్మాణాన్ని ఒక కొలిక్కి తెచ్చింది వైయస్.జగన్ ప్రభుత్వమే. ఆ రోజు చంద్రబాబు హైదారబాద్ తో పాటు విశాఖపట్నంలో కూడా ఐటీ కంపెనీలు పెట్టాలన్న ఆలోచన కనీసం చేయలేదు. దివంగత నేత వైయస్.రాజశేఖర్ రెడ్డి పుణ్యంతోనే విశాఖకు ఐటీ కంపెనీలు వచ్చాయి.

## డైవర్షన్ పాలిటిక్స్

మీ ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అత్యంత అధ్వాన్నంగా ఉంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ పార్టీ నేతలే డైరెక్ట్ గా పట్టుబడి మరలా వైయస్సార్సీపీ నేతలపై బురద జల్లుతున్నారు. వివేకానంద రెడ్డి హత్య గురించి ఏం జరిగిందో ప్రజలకు పబ్లిక్ గా చెప్పండి. అంతే తప్ప ఇతరులపై బురద జల్లి కాలం ఆ సమయానికి కాలం గడిపే మాటలు వద్దు. ఊర్లలో పార్టీ హొర్డింగ్ పెడితేనే కేసులు పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న మీ పాలనలో వైయస్సార్సీపీ నేతలు నకిలీ మద్యం తయారు చేసే ధైర్యం చేస్తారా ? కేవలం మీ పై వచ్చిన ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి, కుటీర పరిశ్రమ తరహాలో నకిలీ మద్యం తయారు చేసి, బెల్టు షాపుల ద్వారా ఏరులై పారిస్తున్న మీ అక్రమాలు బయటపడ్డంతోనే మా పార్టీ నేతలకు బురద అంటించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తూ దానిపై ప్రజలు ప్రశ్నిస్తుండటంతో మరలా డైవర్షన్ రాజకీయాలు పాల్పడుతున్నారు. మీకు ధైర్యం, చిత్తుశుద్ధి ఉంటే ప్రతిపక్ష పార్టీగా మేం అడిగే ప్రశ్నలకు బదులివ్వాలే తప్ప తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దు. డేటా సెంటర్ ఏర్పాటుపై అన్ని జీవోలు మా హయాంలో ఇచ్చాం. కేవలం డేటా సెంటర్ తోపాటు ఐటీ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు వైస్.జగన్ హయాంలోనే చొరవ తీసుకున్నాం. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్న విషయాన్ని చంద్రబాబు గుర్తుంచుకోవాలి. ఇప్పటికైనా వేరొకరు చేసిన పనికి క్రెడిట్ తీసుకోవడం, వైయస్.జగన్ పై నిత్యం బురదజల్లడంతో పాటు మీ పార్టీ నేతలే తప్పు చేసి అడ్డంగా దొరికిపోయినా ఆ బురదను వైయస్సార్సీపీ నేతలకు అంటించే ప్రయత్నం చంద్రబాబు మానుకోవాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

## చింతలూరు ఫీల్డ్ అసిస్టెంట్ గా నాగేంద్రకు నియమక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సత్య ప్రభ



**కాకినాడ జిల్లా,అక్టోబర్ 15(,ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చింతలూరు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గా తూము నాగేంద్ర కు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ చేతుల మీదుగా నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నాగేంద్రను బాధ్యతగా పనిచేయాలని మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే కూలీలందరికీ ఉపాధి కల్పించాలని తెలియజేశారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమకమైన నాగేంద్ర గ్రామ టిడిపి నాయకులు జంకల పకీరు, తూము కొండబాబు, పోల్నాటి భగవాన్ మర్యాదపూర్వకంగా కలిసినారు

## పీఎంఏవై యోజనల అవగాహన అంగీకార్ ర్యాలీ




**బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మున్సిపాలిటీ పీఎంఏవై అర్బన్ 2.0 లో భాగంగా నిర్వహించిన అంగీకార్ 2025 కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ యోజనలపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా పి ఎం సూర్యగర్, ముఫ్తీ బిజిలి యోజనల ప్రయోజనాలను వివరించడమే లక్ష్యంగా ర్యాలీ నిర్వహించబడింది.ర్యాలీలో హౌసింగ్ సిబ్బంది, సి ఎల్ టి సి సతీష్, జిల్లా వైద్య అధికారి విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ ఎస్ పురుషోత్తం ఎంఈఓలు ఎస్ నిరంజన్ డి ప్రసాదరావు డిస్ట్రిక్ సైన్స్ అధికారి సాదిక్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల ద్వారా ర్యాలీ నిర్వహించారు, స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా సంక్షేమ యోజనల ఉపయోగాలను వివరించారు.మున్సిపాలిటీ అధికారులు, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందేలా అవగాహన కల్పించడం ముఖ్యము. అంగీకార్ 2025 ద్వారా ఈ లక్ష్యం నెరవేర్చబడింది అన్నారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని, లభించే ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## విజయవాడ సీపీకి పోసాని కోటేశ్వరరావు ఫిర్యాదు

**తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి!**



**జి.కొండూరు:( అక్టోబర్ 15 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** సోషల్ మీడియా వేదికగా నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావుతో వాట్సప్ ద్వారా తను, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మంత్రి నారా లోకేష్ చాటింగ్ చేసినట్లు కల్పితాలు సృష్టించి, సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, పోసాని కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి రాజశేఖరబాబు కి బుధవారం ఫిర్యాదు చేశారు. ది.14.10.2025న కొందరు వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేసి తమ పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించారని పేర్కొన్నారు. ఇదే విషయం ఆర్ టివిలో కూడా ప్రసారం అయిందని పేర్కొన్నారు. దీనిపై సమగ్రమైన విచారణ జరిపి చట్టప్రకారం తగు చర్యలు చేపట్టాలని పోసాని కోటేశ్వరరావు కోరారు.

## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

భారత అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఇస్రో చీఫ్ వీ నారాయణన్ తెలిపారు. వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ తయారీ వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నట్లు వెల్లడించారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2040లో వికసిత భారత్ దూతగా భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణ్ తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్మాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు.

## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?

దిల్లీ: దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనికి ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. “అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలింది” అని పిటిషనర్ అన్నారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం

- పరిశ్రమల ఏర్పాటు తోనే ప్రగతి సుసాధ్యం - నియోజకవర్గ అభివృద్ధి , ఉద్యోగ అవకాశాల కొరకే ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం
- ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడం దుర్మార్గ చర్య - పొందూరు మండలంలో ఓ పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేస్తా
- కూటమి హయంలో పరిశ్రమ హబ్ గా మారనున్న విశాఖ - యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి - ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య సేవా నిరతి అభినందనీయం- పోటీ పరీక్షలకు నిర్వహించిన ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్







**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక సిస్టమ్ కళాశాల ఆవరణంలో ఆడపిల్ల సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల ఉచిత శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్, సచివాలయం మహిళా పోలీస్ మడ్డి లావణ్య ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు వల్లనే ప్రగతి సుసాధ్యమని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం తో పాటు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టనున్నామని తెలిపారు. పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేయడం మానుకోవాలన్నారు. నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న వారిని చరిత్ర క్షమించదన్నారు. తమ ఉనికిని చాటుకొనేందుకే కొన్ని అవాంఛనీయ శక్తులు ఉద్యమాలు నిర్వహించడం దారుణమని దుయ్యబట్టారు.ఈ ప్రాంత ప్రగతిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సోలార్ మేకింగ్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రవికుమార్ తెలియజేశారు. వీటితో పాటు అతిపెద్ద జాబ్ మేళాను కూడా ఏర్పాటు చేయించగలమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం పరిశ్రమల హబ్ గా మారుతోం దన్నారు. ఎంతో మంది నిరుద్యోగవంతులకు కమ్యూనికేషన్ స్కిల్స్ లేనందున ఉద్యోగాల్లో ఎంపిక కాలేక పోతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆడపిల్లల సేవా సొసైటీ అధ్యక్షురాలు మడ్డి లావణ్య ముందుకు వచ్చి తన సొంత డబ్బుతో 38 రోజుల పాటు యువతీయువకులకు శిక్షణనిప్పించడం స్వాగత పరిణామమని అన్నారు.ఈ సందర్భంగా లావణ్య సేవా నిరతిని కూన అభినందించారు. అలాగే ఉచిత వసతిని కల్పించిన సిస్టం కళాశాల కరస్పాండెంట్ ఎం. మోహనరావు ఉదారతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మడ్డి లావణ్య మాట్లాడుతూ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే నైపుణ్యత అత్యంత అవసరమన్నారు. ఈ నేపథ్యంలో రానున్న పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని నిపుణులచే 38 రోజుల పాటు ఉచిత శిక్షణ ను అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ అనేది కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే ఉద్యోగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ పొందిన వారికి తమ ఆడపిల్ల సేవా సొసైటీ తరపున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని , జాబ్ మేళాల నిర్వహణ వివరాలు తెలియజేయడం వంటివి నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు , స్థానిక సర్పంచి రేగిడి లక్ష్మి, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, మండల మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,పి. ఎ. సి. ఎస్ అధ్యక్షులు వండాన మురళి,టిడిపి మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శిబలగ శంకరభాస్కర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,దండా రవి,ఎ. రంగారావు,ఎ.అనూష, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు,,మద్దెల శ్రీనివాస్, సిస్టం కళాశాల కరస్పాండెంట్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటా..

**ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత మురళి రాజు**
**మండలంలో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం, పరామర్శ**




**కాకినాడ జిల్లా అక్టోబర్ 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. బుధవారం ప్రత్తిపాడు మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ధర్మవరం గ్రామానికి చెందిన మాడబాల లోవరాజు గుండెకి సంబంధించిన అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామానికి చెందిన చేబ్రోలు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే మండలంలోని శరభవరం గ్రామంలో ఉలుసు వాసు తల్లి ఇటీవల అనారోగ్యం గురికావడంతో వారి కుటుంబానికి ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి మురళి రాజు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొట్టు గొల్ల బాబు అనారోగ్యంతో గురికావడంతో వారి కుటుంబానికి ట్రస్ట్ నుండి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే గ్రామానికి చెందిన అరటికాయ సత్యనారాయణ భార్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను తమ ట్రస్టు ఆదుకుంటామని మురళి రాజు బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంలో ఆయన వెంట వైసీపీ నాయకులు రంగనాథం అబ్బాయి,శరభవరం ఎంపీటీసీ అమరాది కాశీ ,పోతులూర్శు సర్పంచ్ బొండి రాంబాబు,అమరాది బాబ్జి,జాకిలికి సత్తిబాబు,గట్ట దొర,దుళ్ళ సత్తిబాబు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ మరియు టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ను గజమాలతో సన్మానం



**గుంతకల్లు అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):**కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ మరియు టీడీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ సోదరులు గజమాలతో సన్మానం చేసి అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఆయన మరెన్నో పదవులు అధిరోహించి ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి సేవలు చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో టీడీపి మైనారిటీ సీనియర్ నాయకులు గుజిరి మహమ్మద్ ఖాజా, కె.వలిబాషా,కళ్యాణ దుర్గం యూసుఫ్,పప్పుర్ బాషా తదితర మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం: మురళీకృష్ణం రాజు ధర్మవరం గ్రామంలో మాడబాల లోవరాజు కుటుంబాన్ని పరామర్శించారు



**కాకినాడ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన మాడబాల లోవరాజు ఇటీవల హార్ట్ స్టాక్ కారణంగా మరణించిన విషయం బాధ కలిగించింది. ఈ సమయంలో నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు మాడబాల లోవరాజు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీకృష్ణం రాజు వారి చిత్రపటానికి పువ్వులు అర్పించి, వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , జువ్వల దొరబాబు , తూపాటి బాబ్జి మరియు మాడబాల వారి కుటుంబ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాధితుల కోసం మన మంచి ప్రభుత్వం

**ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**11,42,180 ల చెక్కులను పంపిణీ చేసిన చమర్తి**



**రాజంపేట అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** ప్రజల కష్టసుఖాల్లో ఆదుకోవడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.నేడు తన క్యాంపు కార్యాలయం నుందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పురుషోత్తం 3,20,000, షేక్ రహమతుల్లా 26,9209, పులి సుబ్రమణ్యం 20,524, అత్తంజేరి రాజేష్ 43,734,కొనెశెట్టి పిచ్చయ్య 20,000, మన్నేరు జయహరి 86,178, వక్కాల గౌరీ శంకర్ 49,067, దొమ్మరాజు లక్ష్మీనారాయణ రాజు 11,000 భారతాల అమ్మని 43,184, ఎద్దుల రామకృష్ణయ్య 50,984, మల్లికే వెంకటరమణ 68,987,బాచెట్టిగారి లక్ష్మీదేవి 23,603, గొల్ల వెంకటయ్య 73,210, కొమ్మి కోటేశ్వర 32,500 గార్లకు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేక కుటుంబాలకు ఆశా కిరణంగా మారిందని,తద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడ బడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి

**తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** రాజంపేట పట్టణంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించిన నియోజక వర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ వచ్చిన ప్రజలు,అర్జీలు స్వీకరించిన చమర్తి జగన్ మోహన్ రాజు చమర్తి అర్జీలు స్వీకరించిన అనంతరం ప్రధాన సమస్యలను సంబంధిత ఉన్నత అధికారులకు పంపించడమైనది. అనంతరం సాధారణ సమస్యలను అక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ ముఖ్య నాయకులు, ప్రజలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నాడు తండ్రి మైక్రో సాఫ్ట్ నేడు కొడుకు గూగుల్ ఏఐ

**ఏఐ ప్రాజెక్టుతో రాష్ట్రం దశాదిశా మారనుంది**
**చంద్రబాబు,లోకేష్ పై నమ్మకం తోప్రతిష్టాత్మక ప్రాజెక్టువిశాఖకు**
**రాజంపేట టిడిపి కార్యాలయం నారా లోకేష్ పాలాభిషేకం**
**రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు**



**రాజంపేట అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** లక్షల కోట్ల ఆదాయం తో పాటు ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం త్వరలో విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా నిలవనుంది ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు పోవాల్సిన అవసరమే ఉండదు. విశాఖపట్నమే సాంకేతిక పరిజ్ఞానానికి అడ్డా గా మారనుంది. ఆంధ్ర రాష్ట్రానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చింది.విశాఖలో డిజిటల్ కంప్యూటర్లకు అతి ముఖ్యమైన బ్రెయిన్ తయారు చేస్తున్నాం.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా నరుడు అడుగులు వేసేందుకు గూగుల్ ఏఐ గుండెకాయల పనిచేస్తుంది.డిజిటల్ యుగంలో ఆంధ్ర రాష్ట్రం ఆయువు పట్టు కాబోతుంది.భారత దేశం లో విశాఖ పై అందరి చూపు ఉండేలా అభివృద్ధి నాడు తండ్రి మైక్రో సాఫ్ట్ తీసుకొస్తే,నేడు నారా లోకేష్ గారు గూగుల్ తీసుకొచ్చి రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్తు అందిస్తున్నారు. గూగుల్ రాకతో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. విశాఖ పారిశ్రామిక నగరమే కాకుండా, నాలెడ్జ్ హబ్ గా రూపాంతరం చెంద పోతుంది.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా వెళ్ళే శక్తి ,సామర్థ్యం కూటమి ప్రభుత్వానికి ఉంది. అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ అష్ట కష్టాలు పడుతోంది.రాబోయే కాలంలో ఆంధ్ర రాష్ట్రాన్ని చూసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అసూయపడేలా అభివృద్ధి ఉంటుంది. యువతకు ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, భవిష్యత్తులో భారీగా పెట్టుబడిలే ముఖ్యంగా ప్రభుత్వం పని చేస్తుంది.మాది పనిచేసే ప్రభుత్వం, పనికిమాలిరాజకీయాలను పట్టించుకోము .

## అధిక ఎరువుల వినియోగాన్ని కట్టడి చేసేలా రైతులకు అవగాహన పెంచాలని

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశం**



**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15 కడప జిల్లా ప్రతినిధి** బుధవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో భూమాత రక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ అధ్యక్షతన జడ్పీ సీఈవో కో-చైర్మన్, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా సహకార శాఖ అధికారి, కెవికె శాస్త్రవేత్త మరియు ఎరువుల కంపెనీల ప్రతినిధులు సభ్యులుగా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు భూమాత రక్షణ కమిటీలో ఈ అంశాన్ని చేర్చి ప్రకృతి సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. ఐదుగురు ప్రోత్సాహక రైతులను ఈ కమిటీలకు సభ్యులుగా తీసుకోవాలన్నారు. డివిజన్ మరియు గ్రామ స్థాయి కమిటీలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించేలా, భూమాత రక్షణకు తీసుకోవలసిన చర్యల పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈ కమిటీల ఏర్పాటు తక్షణం జరగాలన్నారు. జిల్లాలోని 100 గ్రామాలలో రసాయన ఎరువుల వినియోగం అధికంగా ఉండే గ్రామాలను గుర్తించి ఆ రైతులకు అవసరమైన సలహాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను సూచించి అధిక ఎరువుల వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. ఎరువుల కంపెనీల ప్రతినిధులు మరియు డీలర్లకు అధిక ధరలకు ఎరువులను అమ్మకూడదని, ఎమ్మార్పీ ధరలకే ఎరువుల పంపిణీ చేసి రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. డివిజన్ మరియు గ్రామ స్థాయిలో వీలైనంత త్వరగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి వచ్చే అభిప్రాయాలను తీసుకొని అందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కమిటీ ప్రధాన ఉద్దేశమైన భూమాత రక్షణకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఆక్వా పార్క్‌తో మత్స్య రంగానికి ఊతం

**బాపట్ల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆక్వా పార్క్, ఓడరేవు అభివృద్ధి ద్వారా మత్స్య మరియు ఆక్వా రంగాలు మరింత అభివృద్ధి చెందనున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం నిజాంపట్నం మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్, ఓడరేవు నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.నిజాంపట్నం మండలంలోని యామినేనివారిపాలెంలో 192.42 ఎకరాల్లో ఆక్వా పార్క్ నిర్మాణం చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పార్క్ ద్వారా మత్స్యకారులకు ఆర్థిక లాభాలు చేకూరడంతో పాటు మత్స్య సంపద అభివృద్ధికి ఇది కేంద్ర బిందువుగా నిలుస్తుందన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను మేరైన్ బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు.పార్క్ ప్రాంతంలో చిల్ల మొక్కల తొలగింపు, రహదారి పనులు ప్రారంభించినట్లు కాంట్రాక్టర్ టివివిఎస్ఎన్ కలెక్టర్‌కు వివరించారు. నిధులు ఇప్పటికే మంజూరైనందున వెంటనే పనులు ప్రారంభించి, ఒక సంవత్సరంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధి పనులపై కూడా కలెక్టర్ సమీక్షించారు. 2022లో అగ్రిమెంట్ కుదుర్చుకున్నప్పటికీ ఇంకా పనులు పూర్తి కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జెట్టి నిర్మాణం పూర్తయిందని, బ్యాక్‌వాటర్ పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.



పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.ఆక్వా పార్క్, ఓడరేవు పనుల సమన్వయానికి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ప్రతి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జేడీ శ్రీనివాస్ నాయక్, ఉప సంచాలకులు గాలిదేవుడు, రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, నిజాంపట్నం ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరావు, మేరైన్ బోర్డు డీఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకలు.





**గుత్తి : ప్రజా జ్యోతి న్యూస్ :-అక్టోబర్ 15** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య రాజకీయ వేత్తల నడుమ, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, పెద్దపప్పూరులోని శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయం లో తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణంలోని తన స్వగృహానికి టీడీపీ నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో చేరుకొని బాణాసంచలు పేల్చి ,గజ మాలలు వేసి, శాలువా లు కప్పి, కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరిపారు. అలాగే ముందు రోజు వారు తెలిపిన విధంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసే వారు పుస్తకాలు తీసుకురావాలని పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ పుస్తకాలు పెన్నులు తీసుకువచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అభిమానం ఎప్పుడు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అని అలాగే మన సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ఆశీస్సులు కూడా తనపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్, సుధాకర్ నాయుడు, రవితేజ, నారాయణస్వామి, బోర్వెల్ నాగరాజు, రైటర్ రామకృష్ణ, వాసు,శ్రీనాథ్,మహిళా నాయకురాలు సునీత ,జనసేన నాయకులు సురేష్ ,బ్రహ్మయ్య, ఓబులేష్ మరియు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఉల్లి రైతుకు ఉరే గతి

-మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15 కడప జిల్లా ప్రతినిధి** కూటమి ప్రభుత్వం ఉల్లి రైతుకు ఉరే గతని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉల్లి పంట సాగు చేయాలంటే స్వంత భూమి వున్న రైతుకు ఎకరాకు దాదాపు 90 వేలు, కౌలు రైతుకైతే అదే ఎకరాకు 1,10,000 రూపాయల వ్యయం అవుతుందని, ఎకరాకు 40 నుండి 50 క్వింటాళ్ల దిగుబడి లభిస్తుందని, గత ప్రభుత్వంలో 1800-2500 వరకు ఉల్లి కి ధర పలికెదని, కానీ నేడు అంత కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు అమ్ముకోలేక ప్రక్క రాష్ట్రాలకు వెళ్లినా సరైన ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ప్రభుత్వం మొదట ఉల్లి అధికంగా పండించే కర్నూలు జిల్లా రైతాంగానికి క్వింటాకు 1200 అందిస్తామని తెలిపి, తిరిగి ప్రభుత్వానికి నష్టమని పేర్కొంటూ హెక్టారు కు 50వేలు ఇస్తామని ప్రకటించారని, కర్నూలు తో పాటు కడప జిల్లాలో కూడా ఉల్లి ని పండిస్తారని వివరించారు. కడప జిల్లా ఉల్లి రైతాంగానికి న్యాయం చేయాలని ఇదివరకే ఎంపీ అవినాష్ రెడ్డి,




మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి కలెక్టర్ కు వినతిపత్రం అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతాంగానికి మనుగడే కరువైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉల్లి రైతులకు ప్రభుత్వం హెక్టారుకు లక్ష రూపాయల సహాయం చేయాలని, ఉల్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని తరుణంలో త్వరలో కడప కలెక్టరేట్ ఎదుట 48 గంటల నిరాహార దీక్ష, అప్పటికి స్పందించని తరుణంలో బిక్షాటన చేసి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ద్వారా జిల్లా రైతాంగానికి తామే సహాయం చేస్తామని వివరించారు.


# డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** మాజీ భారత రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణంలోని త్రవ్వకాలవ సమీపంలో ఉన్న డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు భక్తిపూర్వకంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,డాక్టర్ కలాం దేశానికి అచంచలమైన స్ఫూర్తి, యువతకు ఆదర్శప్రాయుడు. ఆయన కలలు, సూత్రాలు ప్రతి యువ భారతీయుడికి మార్గదర్శకాలు. మనం కూడా కలాం విలువలను అనుసరించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు.కలాం సేవలు, త్యాగం, సాదాసీదా జీవన శైలి అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలో కలాం పేరుతో యువతకు శిక్షణా కార్యక్రమాలు, ప్రేరణాత్మక శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రేయ, రైల్వే నెంబర్ పఠాన్ రాజేష్ కాగిత నాగభూషణకుమారి చార్వాక అలాగే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు కూడా కలాం జీవితం, విజన్ గురించి ప్రసంగించి, యువతలో దేశభక్తి, విజ్ఞానపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.



## ఎ.పి కి గూగుల్ రావడం నారా లోకేష్ పనితీరుకు నిదర్శనం..

ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15** ఏపీ ప్రభుత్వం గూగుల్ చేసుకోబోతున్న ఎంవోయూ చారిత్రాత్మకం అని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ రావడం నారా లోకేష్ పని తీరుకు నిదర్శనం అన్నారు. నారా లోకేష్ ఒక యజ్ఞం లా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రానికి దొరికిన ఆణిముత్యంగా లోకేష్ ను జగదీశ్వరి అభివర్ణించారు. లోకేష్ లాంటి నేత నిరంతర కృషి వల్ల రాష్ట్రం త్వరలోనే దేశంలోని ఉన్నతశ్రేణి ఐటీ హబ్ గా మారనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యకలాపాలు ఆరంభిస్తే.. భారతదేశ ఎ ఐ రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపు పొందుతుందన్నారు. సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో, ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో, కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఎసెంచర్ వంటి ప్రపంచస్థాయి కంపెనీలన్నీ క్యూ కడుతున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## అలివేరు గుబ్బల మంగమ్మ జలాశయం నుండి 70 ఎకరాలకు సాగు నీరు విడుదల చేసిన...

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15** అలివేరు గుబ్బల మంగమ్మ జలాశయం నుండి సుమారు 70 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు విడుదల చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం. కష్టపడి పంటలు పండించే రైతులకు సమయానికి నీరు అందించడం మన బాధ్యత. అలివేరు ప్రాజెక్టు ద్వారా సాగు నీరు విడుదల కావడంతో ఈ ప్రాంత రైతులకు ఉపశమనం లభిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బోరగం. శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు మోగపర్తి. సోంబాబు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు. రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జి.ఎస్.ఎన్. నాయుడు, జనసేన నాయకులు కోన కుమార్ నాయుడు, తీగల గోపాలకృష్ణ, మనోహర్, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.


## పిపిపి విధానంలో నష్టాలను ప్రజలకు వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15 కడప జిల్లా ప్రతినిధి** పిపిపి విధానంలో నష్టాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో పట్టణానికి చెందిన 41 వార్డుల కౌన్సిలర్లు మరియు ఇంచార్జ్ లతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేస్తే, పేద, మధ్య తరగతి పిల్లలు ఉన్నత విద్యకు దూరం అవుతారన్న విషయాన్ని ప్రతీ ఇంటికీ తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ ఖాజా మొహిద్దీన్, ప్రొద్దుటూరు వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల 15 నుండి నవంబర్ 15 వరకు ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ డ్రైవ్ నిర్వహించబడుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** బుధవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడిదారులు మరియు ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచడమన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, ఎపిఐఐసి అధికారులు జిల్లాలో పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త పెట్టుబడుల ప్రోత్సాహం, మరియు యువతకు ఉద్యోగావకాశాల సృష్టి ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎపిఐఐసి ఆధ్వర్యంలో పెట్టుబడిదారులకు భూమి కేటాయింపు, అనుమతుల సమన్వయం, మరియు అవసరమైన సౌకర్యాల కల్పన సులభతరం చేయబడుతోందని, పరిశ్రమల వృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో సమతుల్య పారిశ్రామికాభివృద్ధి సాధించడమే ఎపిఐఐసి ప్రధాన లక్ష్యమని, పరిశ్రమల ప్రతినిధులు, లు, స్టార్టప్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆలోచనలు, పెట్టుబడి అవకాశాలు పంచు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, ఏ పి ఐ సి జోనల్ మేనేజర్ శివకుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# టిడిపి నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**– కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు. – బాధల్లో వున్న టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడం ఎమ్మెల్యేగా నా బాధ్యత. – ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించి అకాల మరణం పొందిన తెలుగుదేశం నాయకుల కుటుంబాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన బుచ్చిరెడ్డి పాళెం మండలం సాల్మన్ పురం గ్రామానికి చెందిన రఘురామి రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ఆమె సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వవ్వేరు గ్రామానికి చెందిన రఘు శేఖర్ రెడ్డి, సయ్యద్ ఆరిఫా అనే టిడిపి కార్యకర్తల మరణం పట్ల తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలతో మృత్యువాత పడ్డ టిడిపి కార్యకర్త కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన పన్నెం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. పిడుగుపాటుకు గురై అకాల మరణం పొందిన కోవూరు మండలం వేగూరు గ్రామ హరిజనవాడకు చెందిన వెంకయ్య మరియు వేగూరు గ్రామానికి చెందిన నీటి సంఘ డైరెక్టర్లు రామిశెట్టి నాగేశ్వర రావు, మాచవరం లక్ష్మయ్యల మరణం పట్ల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ వివిధ కారణాలతో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులకు పార్టీ అండగా వుంటుందన్నారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులని తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పని చేసిన వవ్వేరు, వేగూరు మరియు సాల్మన్ పురం గ్రామాలలో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకుల సేవలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, కోవూరు మాజీ టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, సాల్మన్ పురం. వేగూరు సర్పంచులు ఓడ పెంచలయ్య, కరేటి అమరావతి, బిజెపి నాయకులు మనోహర్ మరియు టిడిపి నేత కరేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ అరికట్టాలి ప్రజాస్వామ్యం కాపాడాలి

– ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ అవగాహన యాత్ర ఘనవిజయం




**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15 కడప జిల్లా ప్రతినిధి** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ఓటు దొంగ గద్దె దిగు" అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గత నెల రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గం వ్యాప్తిగా చేరి ఓటు హక్కుల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఓటర్ల హక్కుల కోసం ఇంటింటి ప్రచారం మునిసిపాలిటీ వార్డుల్లో, బొజ్జావారిపల్లె, గోపవరం, శ్రీనివాస్ నగర్, భగత్‌సింగ్ కాలనీ, పెన్నా నగర్, కొత్తపల్లి పంచాయతీకి చెందిన అమృత నగర్ ప్రాంతాల్లో ఓటు చోరీలను అరికట్టే సంతకాల సేకరణ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి. ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ "ఓటు హక్కు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ఓటు చోరీలు దేశానికి ప్రమాదం. రాజ్యాంగ పరిరక్షణ అంటే ప్రజల హక్కులను కాపాడటమే" అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, షర్మిల పిలుపు మేరకు ఉద్యమం రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. "ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ" అనే నినాదంతో కార్యకర్తలు ప్రజల్లోకి చేరి అవగాహన కల్పించారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై సంతకాలు సేకరించి కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ద్వారా ఏపీ సీసీకి పంపడం జరిగింది. ఇప్పటివరకు 12,345 సంతకాలు సేకరించారు. ప్రజల స్పందన ఆనందకరం ఇర్ఫాన్ భాష గ్రామాల్లో, పట్టణంలో ఇర్ఫాన్ బాషా పర్యటించగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఇర్ఫాన్ బాషాకు వివరించగా, ఆయన వాటిని పార్టీ స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ప్రతి సభలో ప్రజాస్వామ్య విలువలను, ఓటు హక్కు ప్రాధాన్యాన్ని స్పష్టంగా వివరించారు. ప్రజల స్వరం అణచివేస్తున్న పాలనపై ఇర్ఫాన్ భాష ఆవేదన ఇది ప్రజల స్వరం వినిపించని పాలన. మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలు కేంద్ర నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నాయని ఇర్ఫాన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవితం భారమైందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల గళం వినిపించకపోవడం ఆందోళనకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధ్యేయం ప్రజాస్వామ్య పరిరక్షణ భగత్‌సింగ్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలను నిలబెట్టే శక్తి కాంగ్రెస్ పార్టీదేనని ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు. "ఓటు దొంగ గద్దె దిగు" ఉద్యమం ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా ప్రజాస్వామ్య బలపరిచే దిశగా ఒక బలమైన అడుగని ఆయన పేర్కొన్నారు. "ప్రజాస్వామ్య పరిరక్షణే దేశ రక్షణ" అనే నినాదంతో ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో సాగిన అవగాహన యాత్ర ప్రజల్లో విశేష స్పందన లభించింది.

# సీనియర్ అసిస్టెంట్ సువర్ణ సేవలు అభినందనీయం

: డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన గుండాబత్తిన సువర్ణ సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని డిఐపిఆర్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జి.సువర్ణ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది ఒంగోలులోని సమాచారశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం నెల్లూరులోని కార్యాలయంలో ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్‌వో కార్యాలయ అధికారులు, సిబ్బంది సువర్ణ పనితీరును ప్రశంసించారు. ఆమె పదోన్నతి పొందడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గృహిణిగా, ఉద్యోగిగా సువర్ణ పనితీరు మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్‌జివో సంఘం మహిళా ఉద్యోగుల జాయింట్ సెక్రటరీగా కూడా ఆమె ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఆమె సూపరింటెండెంట్‌గా మంచి పనితీరు కనబరిచి కార్యాలయానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా డీడీ వేణుగోపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఇ శివశంకర్‌రావు, డివిజనల్ పిఆర్‌వో రవికుమార్, ఏపిఆర్‌వో రవీంద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్‌మస్తాన్, పిఆర్‌వో వినోద్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి నకిలీ మద్యం కు సంబంధించి పలు విషయాలపై మాట్లాడారు



**అక్టోబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ లో నకిలీ మద్యం వ్యవహారం లో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం వ్యవహారం లో తన పార్టీ వారిని కాపాడుకోవాలని చూస్తుంది. జోగి రమేష్ పై ప్రభుత్వం కక్ష కట్టినట్టు వ్యవహరిస్తుంది. తంబళ్లపల్లె మొలకల చెరువు వద్ద ఆ నియోజక వర్గం ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి ఈ వ్యవహారం లో కీలకం అని తెలిసి కూడా వైసిపి అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈ నకిలీ మద్యం వ్యవహారం రెండు మూడు నెలలు గా జరుగుతుంది అని ఎక్సైజ్ అధికారులు మీడియా ముఖంగా తెలియచేశారు. మొదట నకిలీ మద్యం వ్యవహారం లో జయచంద్ర జోగి రమేష్ పాత్ర వున్నట్టు ఎక్కడా చెప్పలేదు కానీ అనంతరం జోగి రమేష్ పాత్ర వున్నట్టు జయచంద్రా రెడ్డి చేత చెప్పించారు. జయచంద్రా రెడ్డి,సురేంద్ర నాయుడు తో పాటు డ్రైవర్ అష్రఫ్ నకిలీ మద్యం కేసులో కీలకంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కూటమి ప్రభుత్వం తామే నకిలీ మద్యం పట్టుకున్నట్టు ప్రచారం చేశారు,తర్వాత జోగి రమేష్ పేరు ను ఈ కేసులో తీసుకు వచ్చారు. మిథున్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం తో లిక్కర్ కంపు కేంద్రానికి చేరింది. చంద్రబాబు నాయుడు తన నీడను తనే నమ్మలేడు. నకిలీ మద్యం వల్ల చనిపోతున్న వారి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. నకిలీ మద్యం కేసులో ఉన్న జయచంద్రా రెడ్డిని అరెస్ట్ చేసి నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారం కు తరలించాక మరుసటి రోజు జోగి రమేష్ పాత్ర వున్నట్టు ఓ వీడియో రిలీజ్ చేశారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం కేసులో బయటపడేందుకు కట్టుకథలు అల్లుతుంది. రాష్ట్రం లో 75 వేల బెల్టు షాప్ లు ఉన్నాయి,వీటిలో ఎమ్మెల్యేలు వాటా దారులు,తెలుగు దేశం పార్టీ వారే పాత్రధారులు సూత్ర దారులు గా ఉన్నారు కాబట్టి అధికారులు దాడులు చేయడం లేదు. నకిలీ మద్యం కనుక్కునేందుకు యాప్ తీసుకు వచ్చాం అని చెప్పిన మంత్రి రాష్ట్రం లో నకిలీ మద్యం వున్నట్టు పరోక్షంగా చెప్పినట్టు. జోగి రమేష్ లాంటి సంబంధం లేని వ్యక్తి పై,వైసిపి పార్టీ పై దుష్ప్రచారాలు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు వేసిన సిట్ వల్ల నకిలీ మద్యం కేసు నీరు గా సిట్ కాకుండా సీబీఐ చే దర్యాప్తు చేపట్టాలి.

## వెంకటాచలం మండలం కంటేపల్లిలో శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ ఏకాంబరేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట.



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**నంది, నవగ్రహాల ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ పడమటి గిరిజన కాలనీలో శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, తూర్పు గిరిజన కాలనీలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి పూజ, ఎస్సీ కాలనీలో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానానికి శంకుస్థాపన.కంటేపల్లిలో పలు దైవ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్న సోమిరెడ్డి. కామన్ గుడ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయించేందుకు సహకరిస్తానని హామీ. మంచి కార్యక్రమాలు చేపట్టిన జనసేన నేత బోనుబోయిన ప్రసాద్ తో పాటు గ్రామస్తులకు ప్రత్యేక అభినందన.

## బైక్ ను ఢీ కొట్టిన బోర్ వెల్ లారీ ముగ్గురు మృతి



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** కలిగిరి మండలం లో ఘోర రోడ్డు ప్రమాదం భార్య, భర్త కుమార్తె ముగ్గురు మృతి.. మృతులు దుబాగుంట గ్రామానికి చెందిన చేవలమూడి బాబు (34) భార్య మమత (27)పెద్ద కుమార్తె ( 6 )గా గుర్తింపు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలం తెల్లపాడు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కలిగిరి నుండి దూబగుంట కి వస్తున్న బైక్ ను ఎదురగా వస్తున్న బోర్ వెల్ వాహనం ఢీకొట్టడంతో బైక్ మీద ప్రయాణిస్తున్న భార్య భర్త పెద్ద కుమార్తె అక్కడిక్కడే మృతిచెందారు. మరో చిన్నారి చేతికి తీవ్ర గాయంకాగా కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన వారు దుబాగుంట గ్రామానికి చెందిన చేవలమూడి బాబు (34) భార్య మమత (27) చిన్నారికి ( 6 )సంవత్సరాల వయసు గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెల్లూరు జిల్లాలో తూనికలు కొలతలు శాఖ అధికారులు ఈరోజు చేపల వ్యాపారులు,



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** కూరగాయల మార్కెట్ వ్యాపారులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మైపాడు గేట్ సెంటర్, నెల్లూరు ఏ.సి. కూరగాయల మార్కెట్, కోనేరూ కూరగాయల మార్కెట్ మరియు చికెన్ షాపులలో జరిగిన తనిఖీలలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐదు కేసులు నమోదు చేయబడ్డాయి. చేపల వ్యాపారులు ఉపయోగిస్తున్న అనధికార తూకపు పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ తనిఖీని తూనికలు కొలతలు శాఖ, నెల్లూరు ఇన్‌స్పెక్టర్ షేక్ రియాజ్ అహ్మద్, కావలి ఇన్‌స్పెక్టర్ షేక్ మొహిసిన్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్, మరియు సిబ్బంది సమక్షంలో నిర్వహించారు.వాణిజ్య వ్యవహారాలలో వినియోగదారుల హక్కులను కాపాడటమే కాకుండా కరెక్టుగా ధృవీకరించని తూకపు పరికరాలను వాడటం నేరమని, వ్యాపారులు న్యాయ కొలమానాల చట్టం ప్రకారం ధ్రువీకరించబడిన పరికరాలను మాత్రమే ఉపయోగించాలని అధికారులు హెచ్చరించారు.ఈ ప్రెస్ నోట్‌ను స్థానిక వార్తా పత్రికలకు మరియు జిల్లా సమాచార కార్యాలయానికి పంపడానికి అనువుగా ఉంచాం.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక




**శిరివెళ్ల అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల జిటిఆర్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు చదువుతున్న .మోక్షజ్ఞ చౌదరి అండర్–19 బేస్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి, ఉమ్మడి జిల్లా కర్నూలులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి తన క్రీడా నైపుణ్యంతో ముందంజలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణంగా ఉంది, ఇలాంటి ప్రతిభావంతులు క్రీడారంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తాయి, ఈ విద్యార్థి రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం . ఈ సందర్భంగా విద్యార్థి .మోక్షజ్ఞ చౌదరిని కళాశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాసులు, లెక్చరర్లు అంజయ్య చౌదరి, గోవిందస్వామి నాయక్,పి.బాలచంద్రుడు, బాలరాజు, విక్టర్ తదితరులు అభినందించారు.

# ఎడిఫై స్కూల్, తిరుపతికి ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఎడిఫై స్కూల్, తిరుపతి, ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 2025-26లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అగ్ర ర్యాంకులను సాధించి సత్తా చాటింది. అకడమిక్ ఎక్సలెన్స్ (విద్యా నైపుణ్యం), సమగ్ర విద్య పట్ల పాఠశాలకున్న నిబద్ధతను ఈ అవార్డులు మరోసారి స్పష్టం చేశాయి. రాష్ట్ర విభాగంలో, ఎడిఫై స్కూల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నం. 2 డే-కమ్-బోర్డింగ్ స్కూల్‌గా అలాగే తిరుపతిలో నం. 1 డే-కమ్-బోర్డింగ్ స్కూల్‌గా ర్యాంకు సాధించింది. ఈ ముఖ్యమైన గుర్తింపు డే స్కాలర్ రెసిడెన్షియల్ విద్యార్థులకు పాఠశాల అందిస్తున్న ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని హైలైట్ చేస్తుంది. ఇంకా, ఎడ్యుకేషన్ వరల్డ్ గ్రాండ్ జ్యూరీ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 2025-26లో డిజైన్ థింకింగ్ ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ లీడర్ విభాగంలో జాతీయ స్థాయిలో అద్భుతమైన ఇండియా నం. 5 ర్యాంకును పాఠశాల అందుకుంది. ఈ జాతీయ స్థాయి గౌరవం ఎడిఫై స్కూల్ అనుసరిస్తున్న వినూత్న బోధనా విధానాన్ని, అలాగే విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత , వాస్తవ-ప్రపంచ అనువర్తన నైపుణ్యాలను పెంపొందించడంపై ఇస్తున్న ప్రాధాన్యతను నిరూపిస్తుంది. అక్టోబర్ 15, 2025న న్యూ ఢిల్లీలో జరిగిన ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఈ అవార్డులను లాంఛనంగా అందజేశారు. ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ , ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. "ఎడ్యుకేషన్ వరల్డ్ నుండి ఈ ముఖ్యమైన గుర్తింపులను అందుకోవడం మాకు ఎంతో గౌరవం," అని ఎడిఫై స్కూల్, డైరెక్టర్ ప్రణీత్ పేర్కొన్నారు. "ఈ ర్యాంకింగ్‌లు మా యాజమాన్యం, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సామూహిక కృషికి, నిబద్ధతకు నిదర్శనం. అనుభవాత్మక అభ్యాసం , ఆవిష్కరణపై గట్టి దృష్టి సారించి, కేవలం పరీక్షలకే కాకుండా జీవితానికి సిద్ధం చేసే ప్రగతిశీల పాఠ్యప్రణాళికను అందించడంపైనే మా దృష్టి నిలిచి ఉంది." ఈ అద్భుతమైన మైలురాళ్లను సాధించడంలో నిరంతర మద్దతు అందించినందుకు ఎడిఫై కమ్యూనిటీ మొత్తానికి పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఎడిఫై స్కూల్, తిరుపతి తన ఉన్నత ప్రమాణాలను కొనసాగించడానికి, పరివర్తనాత్మక, భవిష్యత్తుకు సిద్ధం చేసే విద్యను అందించాలనే తన లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి కట్టుబడి ఉంది అని ఈ సందర్భంగా ప్రణీత్ స్పష్టం చేశారు.




# జోగి రమేష్ పై కల్తీ మద్యం కుట్ర కేసు మోపాలని చూస్తున్నారు

టి.ఎల్ రాజు మండిపాటు!

**జి.కొండూరు:( అక్టోబర్ 15 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం గొల్లపూడి కి చెందిన మైలవరం నియోజకవర్గ వాలంటరీ విభాగ వింగు అధికార ప్రెసిడెంట్ టి.ఎల్ రాజు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ... మాజీ మంత్రి జోగి రమేష్ పై కావాలని ఉద్దేశంతోనే కల్తీ మద్యం కుట్ర కేసులో కూటమి నాయకులు ఇరికించారని టి.ఎల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజంగా పాలక ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలని ఆయన కోరారు. నకిలీ లిక్కర్ స్కాం... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద రుద్దాలని చంద్రబాబు ప్రయత్నిస్తుండడం... సబబు కాదన్నారు. ఈ కేసు చివరికి కూటమి నాయకులకే చుట్టు కుంటుందన్నారు. తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ జై చంద్రారెడ్డిని వైసిపి కోవర్ట్ అని ఒకవైపు తప్పుడు ప్రచారం చేస్తూ, మరొకవైపు జై చంద్ర రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం, తెలుగుదేశం చేసిన తప్పిదాలు కావా అన్నారు. ఇప్పుడు ఏకంగా వైసీపీ నేత మాజీ మంత్రి జోగి రమేష్ చెబితేనే నకిలీ లిక్కర్ తయారు చేశామని జనార్దన్ రెడ్డి చెప్పడం ఆ విధంగా వీడియో ఒకటి చేయించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమన్నారు. ఒక ఏడాదిలో 5 వేల 2 వందల 84 కోట్ల రూపాయల నకిలీ మద్యం వ్యాపారం జోగి రమేష్ చేయగలడా? టీ.ఎల్ రాజు సూటిగా ప్రశ్నించారు. ములకల చెరువులో అధికార పార్టీ అండదండలు లేకుండా, నకిలీ మద్యం ప్లాట్లు నడపగలరా... అది జోగి రమేష్ కు ఏడాది పాటు సాధ్యమేనా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కుట్ర కేసు పై మాజీ మంత్రి జోగి రమేష్ ఇప్పటికే సిబిఐ ఎంక్వయిరీ కోరరని అలాగే విజయవాడ సిపిని కలిసి తనపై జరుగుతున్న తప్పుడు కేసులను విచారణ జరిపించవలసిందిగా కోరడం జరుగుతుందని టి.ఎల్ రాజు తెలిపారు. నిజాలు నిదానంగా తెలుస్తాయని టీ.ఎల్ రాజు అన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీ వైద్యులు




**బద్వేల్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా లో ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీ వైద్యులు చెలగాటం ఆడుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం. చిన్ని,వీరనాల శివకుమార్ లు తెలిపారు. బుధవారం నాడు కడప లో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటీ డీ.ఎం అండ్ హెచ్.ఓ ఉమా మహేశ్వరరావు గారికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో కడప, బద్వేలు, ప్రొద్దుటూరు,జమ్మలమడుగు,వేంపల్లి, వెల్లటూరు,పెండ్లిమర్రి, పోరుమామిళ్ళ, ప్రాంతాలలో విచ్చలవిడిగా ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు అయ్యాయన్నారు. కూరగాయల మార్కెట్ లాగా ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని ఎంబీబీఎస్ డాక్టర్ల లాగా వైద్యం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వైద్యం చేస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని కానీ ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళ్లు వంటివి చేస్తున్నారని అన్నారు. తక్కువ ఖర్చు అవుతుందని పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల వద్దకు వెళితే డయాగ్నొస్టిక్ సెంటర్ల వద్ద కమిషన్ పెట్టుకుని రక్తపరీక్షలు ఇతర వంటివి వాటికి అవసరం లేకున్నా రెఫర్ చేస్తున్నారని అన్నారు. డాక్టర్ల లాగా ప్రిస్క్రిప్షన్ రాసి మళ్ళీ కమీషన్ కు మందుల షాపుకు పంపిస్తున్నారని అన్నారు. ఫార్మాసిస్టులు వుండరు,లైసెన్సు ఉండదు కానీ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వెళుతున్నారని అన్నారు. తర్వాత మళ్ళీ క్లినిక్ లు నడుపుతున్నారని అన్నారు. అందుకు ఉదాహరణనే వేంపల్లి, వెళ్లటూరు, జమ్మలమడుగు,బద్వేలులో జరిగిన సంఘటనలే అన్నారు.ఎదేచ్ఛగా బహిరంగంగా వైద్యం చేస్తున్నా విద్యా ఆరోగ్య శాఖ అధికారులకు కబడటం లేదన్నారు.దీనిని బట్టి చూస్తే ఆర్ఎంపీ క్లినిక్ ల వద్ద ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయని అన్నారు .మళ్ళీ ఆర్ఎంపీ క్లినిక్ నడిపే వారే ఆరోపణలు చేసిన, కంప్లైంట్ చేసిన బెదిరింపులకు పాల్పడుతున్నారని మరికొందరు కులం ప్రస్తావన తెస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై తనిఖీలు నిర్వహించి నిర్వహకుల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా జేసీగా భావన

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : జాయింట్ కలెక్టర్

**బాపట్ల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. కలెక్టరేట్ చేరుకున్న ఆమెకు బుధవారం ఘన స్వాగతం లభించింది. డి.ఆర్.ఓ. గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ. మల్లిఖార్జునరావులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.వేదపండితుల వేదమంత్రోచ్చారణ మధ్య పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలుకుతూ కార్యాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం భావన వశిష్ట జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.తరువాత జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వివిధ శాఖల అధికారులు కూడా జాయింట్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.బాపట్ల జిల్లాకు సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని భావన వశిష్ట తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ జిల్లాలోని పేద ప్రజలకు అందేలా కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా రెవిన్యూ వ్యవస్థలోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా నడుస్తుందో లేదో నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఆమె 2019 ఐఏఎస్ బ్యాచ్ అధికారిణి. ఇంతకు ముందు కృష్ణా జిల్లాలో ఏసీ యూటీగా, పార్వతీపురంలో సబ్ కలెక్టర్‌గా, జీఎస్‌ఎస్ డబ్ల్యూఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా, ఏ ఎస్ ఆర్ జిల్లాలో సంయుక్త కలెక్టర్, రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇటీవల కాకినాడ మున్సిపల్ కమిషనర్‌గా సేవలందిస్తుండగా బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని భావన వశిష్ట అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, వై. రామలక్ష్మి, బాపట్ల మండలం తహశీల్దార్ షేక్ సలీమా, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కోటంరెడ్డి వేమిరెడ్డి తెలుగు తమ్ముళ్ళ కుమ్ములాటలు..అధ్యక్షుడు సీరియస్

జిల్లా లో అక్రమ రేషన్ బియ్యం వ్యవహారం లో విబేధాలు



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** టీడీపీ నేతలు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తీరుపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా టీడీపీ నేత ను చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి,పౌర సరఫరాల బోర్డు డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తీరుపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఇద్దరు నేతలు తమ మధ్య ఉన్న విభేదాలతో పరస్పరం ఒకరిపై ఒకరు విలేకరుల సమావేశాలు పెట్టుకుంటూ రోడ్డున పడుతుండటంతో పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు పల్లా రంగంలోకి దిగారు. నేతలిద్దరికీ ఫోన్ చేశారు. 'పార్టీ క్రమశిక్షణను కాపాడటం ప్రతి కార్యకర్త, నాయకుడి ప్రాథమిక బాధ్యత. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు. నేతలిద్దరూ తమ వ్యవహార శైలి మార్చుకోవాలి' అని పల్లా సూచించారు. దీనిపై కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కావాలని మాట్లాడలేదని తప్పు అనిపిస్తే క్షమించాలని కోరారు.

## అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**గుంతకల్లు అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా గుంతకల్లు అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 60 అడుగుల రోడ్డులో గల ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి అంజుమన్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజుమాన్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ జాఫర్ సాబ్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం 1931లో తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించి, భారతదేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిన గొప్ప శాస్త్రవేత్తగా, నాయకుడిగా,దేశానికి రక్షణ రంగంలో చేసిన కృషి,శాస్త్రసాంకేతిక రంగంలో అందించిన సేవలు,ఆయన జీవితం ప్రతి వ్యక్తికి ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ అంజుమన్ కమిటీ నాయకులు ఆర్డిజి భాష,గుజిరి మహమ్మద్ ఖాజా, కళ్యాణదుర్గం యూసుఫ్, పప్పూరు భాష పాల్గొన్నారు.

## అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**చాగలమర్రి , అక్టోబర్ 15(ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి మండలం అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 15వ తేదీ పురస్కరించుకొని డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కలాం గారి చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. భారత దేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత సాధించిన వ్యక్తిగా, ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు, పరిశోధకులకు నిరంతరం ఉత్తేజకరమైన సూచనలు ఇస్తూ మార్గదర్శకంగాను, ప్రయోగాత్మకంగా, దేశ భవిష్యత్తు కోసం నిత్యం కలలు కంటూ ఆ కలలను సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని జీవితం ఒక పాఠశాల, ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థులే అని చాటి చెప్పిన మహనీయుడు అబ్దుల్ కలాం గారికి భావి పౌరుల పైన ప్రేమకు చిహ్నంగా ప్రతి ఏటా అక్టోబర్ 15న ఆయన జయంతి సందర్భంగా విద్యార్థుల దినోత్సవంగా కూడా నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులు పేర్కొనడం జరిగింది.

## కడప జిల్లా అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో హేమావతి గారికి సత్కారం



**బద్వేల్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్గా నియమితులైన కడప శంకరాపురం నియోజకవర్గ నివాసి ట్రాన్స్పురం శీను గారి సతీమణి శ్రీమతి పెనగలూరు హేమావతి గారిని కడప జిల్లా అర్చకపురోహిత సంఘం అధ్యక్షులు పిడతల గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సంఘం తరుపున. సత్కారం జరిగింది హేమావతి గారు గత. 40. సంవత్సరాలగా టిడిపిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఎంపీటీసీగా మాజీ కార్పొరేటర్ గా సేవలందించారు కార్యక్రమం లో సంఘం నాయకులు బ్రాహ్మణపల్లి చంద్రమౌళి శర్మ శ్రీధర శర్మ అజెయ్ శర్మ. సొట్టు సాంబమూర్తి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రసాద్ రావు మాజీ కార్పొరేటర్ సురేష్ బాబు జగదీష్ శర్మ ఫాల్గొన్నారు.

# అందరూ ఆ యాప్ వాడాలి...





ఉదయగిరి ఎక్సైంజ్, ప్రొహిబిషన్.. సీఐ లక్ష్మణస్వామి..

**ఉదయగిరి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల కేంద్రమైన స్థానిక ప్రొబిషన్ మరియు ఎక్సేంజ్ స్టేషన్లో బుధవారం జరిగిన సమావేశంలో ఉదయగిరి స్టేషన్ పరిధిలోనే నాలుగు మండలాలైన, ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు, సీతారాంపురం, మండలాల 4 షాప్ లైసెన్స్ దారులు మరియు నౌకరి నామదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మణస్వామి మాట్లాడుతూ.. .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్"ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మద్యం బాటిల్లను స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్ల నాణ్యతను తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే ఆమద్యం కల్తీ మద్యమా లేదా ప్రభుత్వం తయారుచేసిన మద్యమా, అన్నటువంటి విషయాన్ని తెలుసుకోవచ్చని అలాగే ఈ యాప్ను కస్టమర్లు కూడా మద్యం యొక్క నాణ్యతను నిర్ధారణ చేయడానికి ప్రతి ఒక్క వినియోగదారుడు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే షాపుల్లో మద్యం విక్రయించే నౌకరణ మదారుడు తప్పనిసరిగా ఈ యాప్ ద్వారా మద్యం బాటిలను స్కాన్ చేసిన తర్వాత మాత్రమే మద్యం బాటిల్స్ లను విక్రయించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్లేస్టోర్ ద్వారా ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని.. అక్రమంగా మద్యం అమ్మితే 9440902522 ఈ నెంబర్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. బెల్ట్ షాపులకు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరములు గోపయ్యంగా ఉంచుతామని సెలవిచ్చారు. ఎవరైనా అనాధికారంగా బెల్టు షాపులు నడిపిన ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సేంజ్ సబ్ ఇన్స్పెక్టర్. బి. దీప్తి క్రాంత్, ఎక్స్పైంజ్ సబ్ ఇన్స్పెక్టర్, పి శ్రీనివాసరావు, మరియు తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించలేని నరేంద్ర మోడీ గో బ్యాక్

ప్రత్యేక హెూదా కోసం నాడు ధర్మ పోరాట దీక్షలు చేసిన చంద్రబాబునాయుడు నేడు నరేంద్ర మోడీని ప్రత్యేక హెూదా ఎందుకు అడగడం లేదు?

డబ్బులు ఇంజన్ సర్కార్ అంటున్న ఎన్ డి ఏ ప్రభుత్వం ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా ప్రకటించాలి

తెలుగుదేశం,వైయస్సార్ పార్టీలు నరేంద్ర మోడీ చేతుల్లో కీలుబొమ్మలుగా పనిచేస్తున్నాయి

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ లో నల్ల జెండాలతో నిరసన




**ఏమ్మిగనూరు అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ప్రకటించకుండా, విభజన హామీలు అమలు చేయకుండా,రాయలసీమ జిల్లాలకు అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా ప్రధాని నరేంద్ర మోడీ మోసం చేశారని వామపక్ష పార్టీలు సిపిఐ,సిపిఎం, సిపిఐ (ఎంఎల్ డెమోక్రసీ) నాయకులు జీ.రంగన్న, గోవిందు, రాజు, తెలిపారు అనంతరం ఈ నెల 16న మోడీ కర్నూలు జిల్లాకు పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటన ను వ్యతిరేకిస్తూ బుధవారం రోజున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నల్లజెండాలు చేతబట్టి గో బ్యాక్ మోడీ అంటూ సోమప్ప సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని,ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోవిందు, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) రాజు, మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరిగిందని, అప్పటి ఎన్నికలకు సమయంలో బిజెపి ప్రభుత్వంలో ఉన్న వెంకయ్య నాయుడు తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఐదు సంవత్సరాల కాదు పది సంవత్సరాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది,అప్పుడు చంద్రబాబునాయుడు గారు 10 సంవత్సరాలు కాదు 15 సంవత్సరాల ప్రత్యేక హెూదా ఇవ్వాలని తెలిపారు కానీ నేటి వరకు ఆ అంశాన్ని అమలుపరచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.2019 ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇవ్వాలి విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో రాజీనామా చేయించి ఢిల్లీలో ధర్మ పోరాట దీక్షలు చేశారని,,నేడు డబల్ ఇంజన్ సర్కార్ అంటూ కింద మన ప్రభుత్వమే పైన మన ప్రభుత్వమే అని చెప్తున్నా చంద్రబాబు నాయుడు ఎందుకు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా విషయంలో మాట్లాడడం లేదని మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జిఎస్టి పేరుతో సామాన్యుల నడ్డి విరిచి 55 లక్షల కోట్ల వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు జీఎస్టీ భారం తగ్గించే ప్రతి ఇంటికి 15 వేల రూపాయలు మేలు చేశామని అసత్య ప్రచార నిర్వహించడానికి వస్తున్న నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అమరావతి శంకుస్థాపనకు రెండుసార్లు వచ్చిన నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఆంధ్రులకు అయినా స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుకరణను మొండిగా అమలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తమ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా చేయడం సరైనది కాదన్నారు. రాయలసీమ సస్యశ్యామలం కోసం తక్షణమే సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్ట్ నిర్మించాలని, కడప స్టీల్ ప్లాంట్ పూర్తి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రాయలసీమలో ఉన్న ఖనిజ సంపదకు అనుగుణంగా నూతన పరశురాం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాదా అవకాశాలు కల్పించాలని, రాయలసీమ రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించిన రైతాంగాన్ని ఆత్మహత్యల నుండి కాపాడాలని వారి డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ పరిపాలన కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు చేయడం తప్ప దేశంలో ఉన్న సామాన్య మధ్యతరగతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను మార్పు చేసే దిశగా జరగడం లేదని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ సమస్యలను ప్రైవేటీకరణ ఆపాలని వారు నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు రాజీవ్, మద్దిలేటి నాయుడు, ప్రసాద్,రాముడు, కెసి జబ్బర్,లక్ష్మీ నరసయ్య, ఏసోబు, కాజా,మల్లికార్జున గౌడ్, అబ్దుల్లా, కృష్ణ, ప్రతాప్, సమీవుల్లా,నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ అండ్ హెల్త్ కంపెనీ లో మోసపోయిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు లో హెల్త్ అండ్ హెల్త్ కంపెనీ పేరుతో మోసపోయి ధర్నాలో కూర్చున్న బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం కలవడం జరిగింది. ఆదిక డబ్బులు వస్తాయని ప్రజలకు మాయమాటలు చెప్పి దొర్నిపాడుకు చెందిన వీరారెడ్డి, మహేష్ రెడ్డి, రాజారెడ్డి, రెండు సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరితో 3.60 వేలు డబ్బులు కట్టించుకొని నెలకు 40,000 వేల రూపాయలు వారి అకౌంట్లో వేస్తూ దాదాపు 5 వేల మంది దాకా సుమారు 150 కోట్ల రూపాయలను ప్రజల నుంచి తీసుకోవడం జరిగిందని,

డబ్బులు కట్టిన బాధిత కుటుంబాలందరూ ఇప్పుడు డబ్బులు పడకపోవడంతో బయటకు ధర్నాకు కూర్చోవడం జరిగింది అని, అక్కడికి వెళ్లి ఈరోజు నేను చూడగా ముసలి వాళ్లు కూడా డబ్బులు కట్టారని ఎంతోమంది మహిళలు బంగారు ఇల్లు తాకట్టు పెట్టి డబ్బులు కట్టారని కచ్చితంగా వీరికి న్యాయం చేసేలాగా సీఎం చంద్రబాబు నాయుడు గారితో అనిత గారితో మాట్లాడడం జరిగిందని పీఎం ప్రోగ్రాం అనంతరం కచ్చితంగా వీరిపై చర్యలు తీసుకుంటారని ఇప్పటికే మూడు టీములుగా తిరుగుతున్నారని కచ్చితంగా వారిని పట్టుకొని బాధిత కుటుంబాలకు డబ్బులు వచ్చేలాగా చూస్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. వైసీపీ నాయకులు రెండు రోజులుగా ఇది జరుగుతున్న బయటికి వచ్చి ఎందుకు మాట్లాడలేదని, కావాలనే వెనుక నుండి మహేష్ అనే వ్యక్తి టిడిపి నాయకుడు అంటూ ప్రచారం చేస్తున్నారని, ఈ కంపెనీ పెట్టి రెండు సంవత్సరాలు అవుతుందని అప్పట్లో మహేష్ వైసీపీ లోనే ఉన్నాడని, గతంలో 40% మాజీ ఎమ్మెల్యే కు ఇచ్చాడని మీడియా మిత్రులు చెబుతున్నారు. అనవసరంగా ఇలాంటివి వాటిని రాజకీయం చేయొద్దని మహేష్ అనే వ్యక్తి తప్పు చేస్తే టిడిపి ప్రభుత్వం సహించేది లేదని ఇతనిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని చెప్పి పార్టీ ఆఫీస్ కి లెటర్ కూడా ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన అనంతరం కచ్చితంగా బాధ్యత కుటుంబాలకు న్యాయం జరిగేలాగా ఎస్పీ మరియు డిఎస్పి గారితో మాట్లాడడం జరిగిందని కచ్చితంగా బాధ్యత కుటుంబాలకు న్యాయం జరిగేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి:

బీజేపీ నాయకులు దేశాయ్ గురురాజారావు




**నందవరం అక్టోబర్ 15(ప్రజా జ్యోతి ):** కర్నూలులో 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభను విజయవంతం చేయాలని భాజపా బాధ్యులు దేశాయ్ గురురాజారావు సూచించారు. బుధవారం నందవరం భాజపా పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి ఆర్థికంగా బలాన్నిచ్చిన జీఎస్టీ సంస్కరణలు మోదీ ఆలోచనలకు ప్రతిబింభం అన్నారు. ప్రజలపై భారాన్ని తగ్గించే దిశగా జీఎస్టీ సవరణలుతీసుకొచ్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా కేంద్రం సహకారంకొనసాగిస్తుందన్నారు. మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. నందవరం మండలం నుంచి 5 వేలు మంది వెళ్తున్నట్లు తెలియజేశారు.ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, కల్లెల శివ, తోట పండు, దేశాయ్ యువత అసోసియేషన్ సభ్యులు కాసిం డానియలు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం..!



**కలిగిరి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి న్యూస్)** – కలిగిరి మండలం తెల్లపాడు కుడుముల దిన్నపాడు మార్గ మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం – పిల్లలతో బైక్ పై వస్తున్న దంపతులను ఢీ కొట్టిన బోర్ వెల్ లారీ.– కొండాపురం నుంచి కలిగిరి వైపు వెళ్తున్న బోర్ వెల్ లారీ – కలిగిరి నుంచి స్వగ్రామమైన తూర్పు దుబాగుంటకు వెళ్తున్న కుటుంబ సభ్యులు – బోర్ వెల్ వాహనం డికోట్టడంతో బైక్ పై ఉన్న భార్య, భర్త, కుమార్తె ఒకే కుటుంబానికి చెందిన వారు అక్కడిక్కడే మృతి.కలిగిరి మండలం తెల్లపాడు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బోరు బండి, బైకును ఢీకొట్టిన, ఘటనలో ,ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం స్థానికుల ద్వారా సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## ఫోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

చీరాల రూరల్ పోలీసుల వేగవంతమైన చర్య




**బాపట్ల అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 సంవత్సరాల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు బిట్ల సూరిబాబు (45)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డిఎస్పీ వివరాల ప్రకారం, వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ జంగిలి కోటేశ్వరరావు కాలనీకి చెందిన యానాది కులానికి చెందిన సూరిబాబు మద్యానికి అలవాటు పడి, చిన్నారులపై అసభ్య ప్రవర్తనకు పాల్పడుతూ ఉండేవాడు. అక్టోబర్ 10న సాయంత్రం అదే కాలనీలోని 7 సంవత్సరాల బాలికను మాయమాటలు చెప్పి పాడుబడిన ఇంటిలోకి తీసుకెళ్లి మానభంగం చేశాడు. ఈ విషయాన్ని మరో బాలిక గమనించి, బాధిత బాలిక తల్లిదండ్రులకు తెలిపింది. వారు వెంటనే ముద్దాయిని పట్టుకోవడానికి ప్రయత్నించగా, అతను అక్కడి నుండి పారిపోయాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు %జతీ.చీశీ.222/2025 బ/o 65(2) పోక్సో యాక్ట-2012 ప్రకారం కేసు నమోదు చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఘటనను తీవ్రంగా పరిగణించి, చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలు, సాక్షుల సమాచారం ఆధారంగా వేటపాలెం మండలం కాటారిపాలెంలోని జీడి మామిడి తోటలో దాగి ఉన్న ముద్దాయిని గుర్తించి అరెస్ట్ చేసామని .డిఎస్పీ మోయిన్ తెలిపారు కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, నిందితుడిపై కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం అని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో చీరాల సీఐ పి. శేషగిరి, ఎస్ఐ ఎ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిపిఐ ధర్నా




**నందవరం అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అక్టోబర్ 16న కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయలేని మరియు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయని కారణంగా ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు రావడానికి మీకు అర్హత లేదని అందుకు నిరసనగా నిరసన ధర్నా మోడీ గో బ్యాక్కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి మండల కార్యదర్శి గిడ్డయ్యలు మాట్లాడుతూ మూడవసారి ప్రధానమంత్రి పదవి చేపట్టిన ఆంధ్రప్రదేశ్కు న్యాయం చేయలేదని విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకొని పోయి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేక కొత్త పరిశ్రమలు తీసుకురాక జీఎస్టీ పేరుతో మేము అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని వారు విమర్శించారు అభివృద్ధిని చేయలేక లౌకికవాదాన్ని ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ కార్పొరేటర్ శక్తులకు కొమ్ము కాస్తూ రైతులను కార్మికులను విస్మరించిన మీకు భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్తారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రామలింగడు, దేవరాజ్, నబి, తిప్పన్న, రమేష్, వీరేష్, భీమన్న, నరసయ్య, మినల్లా తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ యోజన పథకంతో బహుళ ప్రయోజనాలు






- జీఎస్టీ 2.0 తో మరింతగా తగ్గిన సోలార్ పరికరములపై ధరలు
- కిలో వాట్స్ ఎంతైనా రూ. 78 వేల వరకు రాయితీ సదుపాయం
- శ్రీకాకుళం లో ఏర్పాటు చేసిన ఎన్డీఏ సూపర్ గిఫ్ట్ వారోత్సవాల్లో భాగంగా స్టాల్ ఏర్పాటు చేసిన ఆర్ . కె సోలార్ టెక్ సొల్యూషన్స్
- స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్ , కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించాలని , ప్రజల విద్యుత్ బిల్లులను తగ్గించాలనే నేపధ్యంతో అమలు లోకి తీసుకువచ్చిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం తో బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. బుధవారం నాడు శ్రీకాకుళం లో ఎన్డీఏ సూపర్ గిఫ్ట్ వారోత్సవాల్లో భాగంగా ఏపి.ఈ.పి.డి.సి.ఎల్ ,మెడ్ కాప్ ,ఆర్. కె సోలార్ టెక్ సొల్యూషన్స్ సంయుక్తంగా స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ను ఎమ్మెల్యే గొండు శంకర్ ,కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్య ఘర్ యోజన పథకం యొక్క ప్రయోజనాలను వారు వివరించారు. ఈ పథకంలో భాగంగా అందుబాటులో ఉన్న వివిధ కిలో వాట్ లకు పాత ,కొత్త ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేశారు. జీఎస్టీ 2.0 తో మునుపటి కంటే ధరలు మరింత తగ్గాయని ఇది ప్రతీ ఒక్క వినియోగదారుడికి సువర్ణావకాశం అని తెలిపారు. ఎన్ని కిలో వాట్స్ ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం ద్వారా రూ. 78 వేలు రాయితీ పొందవచ్చునని వివరించారు. ఆర్ కే సోలార్ టెక్ సొల్యూషన్స్ ఈ నేపద్యంలో తమ సేవలను విస్తృతంగా అందిస్తుందని , 25 సంవత్సరాల వారెంట్ తో ,5 సంవత్సరాల ఉచిత సర్వీస్ తో తమ సేవలను ఈ సంస్థ అందించనున్నదని తెలిపారు.ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,ఆర్డీఓ , సూపరిడెంట్ ఆఫ్ ఇంజనీర్ ఏ.ఈ , ఏ.డి , మెడ్ కాప్ డి. ఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రమాద బీమా పథకాలపై అవగాహన సదస్సు.




రోజువారీ టీ డబ్బులతోనే రూ.20 లక్షల ప్రమాద బీమా! ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు. రోజువారీ టి డబ్బులతోనే రూ. 20లక్షల ప్రమాద భీమా పొందవచ్చునని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ ప్రత్యేక పథకం జీవిత ప్రయాణం లో ఒక్కోసారి ఊహించని మలుపులు ఎదురవుతుంటాయని రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాక్‌లు, పిడుగుపాట్లు, లేదా అనుకోని సంఘటనల వలన ఇంటికి ఆధారమయ్యే వ్యక్తులు దూరమవుతారని అలాంటి సందర్భాల్లో కుటుంబ భవిష్యత్తు చీకటిలో మునిగిపోతుందని ఈ పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఇండియన్ బ్యాంక్ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ బీమా కంపెనీల సహకారంతో తక్కువ ఖర్చుతో ప్రమాద బీమా పథకాలు అందిస్తోందని ఆయన తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ కరజాల తులసి మాట్లాడుతూ రూ.177 ప్రీమియంతో రూ.5 లక్షల వరకు, రూ.354 ప్రీమియంతో రూ.10 లక్షల వరకు, రూ.800 ప్రీమియంతో రూ.20 లక్షల వరకు ప్రమాద బీమా లభిస్తుందన్నారు. ఇటీవల ఒక కుటుంబం రూ.800 ప్రీమియం చెల్లించి పాలసీ తీసుకుని, అనుకోని ప్రమాదంలో కుటుంబ సభ్యుడు మరణించడంతో రూ.20 లక్షల ప్రమాద బీమా సొమ్ము వల్ల కుటుంబానికి అందించామని ఆయన తెలిపారు. ఈ పథకాల కింద 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులు అన్నారు.సంవత్సరానికి ఒకసారి ప్రీమియం చెల్లించాలని అన్ని ఇండియన్ బ్యాంక్ శాఖల ద్వారా ఈ పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ బీమా పథకాలు సహజ మరణాలకు కాకుండా, ఇతర ప్రమాదాల వలన సంభవించే మరణం లేదా గాయాలకు వర్తిస్తాయన్నారు. ఉదాహరణకు రోడ్డు ప్రమాదం, విద్యుత్ షాక్, పిడుగుపాటు, పాముకాటు, ప్రకృతి వైపరీత్యం మొదలైనవి.శాశ్వత లేదా పాక్షిక వైకల్యం కలిగిన సందర్భాల్లో, బాధితమరియు కుటుంబంలోని ఇద్దరు పిల్లలకు విద్యా ప్రయోజనాల కింద రూ.1 లక్ష నుంచి రూ.10 లక్షల వరకు అదనపు సాయం లభిస్తుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా ప్రజలందరికీ లైఫ్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఈ నిర్ణయం వల్ల బీమా ప్రీమియాలు తగ్గి, ఇన్సూరెన్స్‌లు సాధారణ ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తాయని, దీని ద్వారా ప్రజలు ఆర్థిక భద్రత సాధించగలరని ఆయన పేర్కొన్నారు. ఇండియన్ బ్యాంక్ ద్వారా ప్రజలకు జీవిత బీమా మరియు ఆరోగ్య బీమా పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయి.ఇందుకు బ్యాంక్ కొన్ని ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తు రక్షణ కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు మరిన్ని వివరాలకు సమీపంలోని ఇండియన్ బ్యాంక్ శాఖను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోడూరు బ్యాంక్ కరెస్పాండెంట్ పి సుశీల , సామాజిక ఆరోగ్య అధికారి సి హెచ్ ఓ కె బి కె ఎన్ రమేష్ రెడ్డి, అంగన్వాడి సిబ్బంది , ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుని,ఎమ్మెల్యే వసంతని విమర్శిస్తే బీసీలుగా మేము క్షమించం జోగి రమేష్

**నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు!**

**జే బ్రాండ్లు అమ్మి... జనాల ప్రాణాలను బలి తీసుకుంది మీ ప్రభుత్వమే!**

**జోగి రమేష్ మాటలను ఖండించిన బీసీ సెల్ నాయకులు!**




**జి.కొండూరు:( అక్టోబర్ 15 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం బుధవారం బీసీ సెల్ నాయకులు పటా పంచుల నరసింహారావు మరియు తదితరులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ.....జే బ్రాండ్లు అమ్మి... జనాల ప్రాణాలను బలి తీసుకుంది మీ ప్రభుత్వమే!అని, చీటికిమాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని అలాగే మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ని విమర్శిస్తే... జోగి రమేష్ బీసీలుగా నిన్ను మేము క్షమించే పరిస్థితి లేదన్నారు. తప్పుడు ఆరోపణలు కూటమి ప్రభుత్వంపై రుద్దటం సబబు కాదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో జోగి రమేష్ మీరు జే బ్రాండ్లు అన్ని అమ్మి కోట్లు గడిచింది నిజం కాదా?విషపూరితమైన మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలు తీసింది మీరు కాదా? మీ జె బ్రాండ్లే....జనాలు అందర్నీ బలి తీసుకుంది మీరు కాదా?అవన్నీ మరచి. ...ఈ మద్యం కొనసాగించుకొని, ప్రభుత్వం మీద, టీడీపీ మరియు ఉమ్మడి ప్రభుత్వం మీద బురద జల్లాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ఈ కల్తీ మద్యం ములకలచెరువులో మరి కొన్ని చోట్ల ఫ్యాక్టరీలుపెట్టించి,ఈ ఫ్యాక్టరీలు తెలుగుదేశం వారే పెట్టిస్తున్నారని ప్రభుత్వం మీద బురద చల్లాలని ప్రయత్నం చేయడం...మీరు దీనికి సమాధానం చెప్పుకోవాలన్నారు. ఇకనైనా వసంత కృష్ణ ప్రసాద్ ని, చంద్రబాబు ని విమర్శించిన బీసీలగా మేము క్షమించం అని మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ తరుపున అందరం ఖండిస్తున్నాం మని వారు తెలిపారు.

## గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారికి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పామిడి టీడీపీ నాయకులు.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి.** ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం గారిని మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ గారిని వారి స్వగృహం ఆలూరు నందు పామిడి టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రేపు అనగా 16-10-2025 తేదీన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారి పుట్టినరోజు ను పురస్కరించుకొని ఈరోజు ముందస్తుగా ఎమ్మెల్యే గారి చేత కేక్ కట్ చేపించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ అధ్యక్షులు బొమ్మ మోహన్ కృష్ణ, విభిన్న ప్రతిభవంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, 20వ వార్డు ఇంచార్జ్ రాజు, 3వ వార్డ్ టీడీపీ నాయకుడు సంజీవ మరియు పామిడి ఫీల్డ్ అసిస్టెంట్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు....

## లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరం




**బద్వేల్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** లింగ నిర్ధారణ చేయించడం చట్టరీత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యు కేషన్ అధికారి బి వెంగయ్య అన్నారు. మండలంలోని అనంతరాజపురంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్లో మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సి ఆర్ పి అవగాహన కార్యక్రమం జరిగింది . వ్యక్తి స్పృహ కోల్పోతే ఏ విధంగా రక్షించాలో సిహెచ్ఓ శిరీష డెమోన్ట్రేషన్ చేసి చూపించారు ఈ వృత్తిని అంకితభావంతో పని చేస్తామని విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీ రామయ్యలు మాట్లాడుతూ పరిసరాలను శుబ్రంగా పెట్టుకోవాలన్నారు . లార్వా ను నిరోధించడం వలన దోమను అరికట్ట వచ్చున్నారు. ప్రతిరోజు లార్వా పై ఇంటింటి సర్వే చేస్తున్నామన్నారు . వారికి శుభ్రతపై అవగాహన కల్పిస్తూ జ్వరాలు రాకుండా చర్యలుతీసుకుంటున్నామన్నారు . అబెట్, బ్లీచింగ్ చల్లిస్తూ నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్నామన్నారు పాఠశాలలో విద్యార్థులకు పెట్టే భోజనాలను పరిశీలించి శుభ్రత పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామ్మోహన్ , మౌనిక లక్ష్మీనారాయణమ్మ , ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం 3 లక్షల 90 వేలు ఈవో సాయి జయచంద్ర రెడ్డి.



**శిరివెళ్ల అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని నంద్యాల ఒంగోలు జాతీయ అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఉప ఆలయాలహుండీని బుధవారం ఆలయ అధికారుల సమక్షంలో లెక్కింపు చేయగా సుమారు మూడు లక్షల 90 వేల రూపాయలు నాలుగు నెలల వ్యవధిలో ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ నంద్యాల లీలా పరమేశ్వరి దేవి సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో లెక్కింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి మహాదేవపురం, గున్నంపాడు పెద్దలు మరియు ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ శర్మ,, రంగనాయకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ వాడకంపై అవగాహన



**ప్రజా జ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, అక్టోబర్ - 15 :** ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పాలకొల్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, జి. రఘు ఇంచార్జి ఎస్ హెచ్ ఓ , పాలకొల్లు స్టేషన్ పరిధిలోని ఏ 4 షాపులు,బార్ల లో పనిచేసే నౌకర్ నామాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ప్రభుత్వం ఇటీవల నాణ్యమైన మద్యం ప్రజలకు అందించడం పై అవగాహన కల్పించడానికి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ వాడకం పై అవగాహన కల్పించి ఇకపై షాప్ లలో మద్యం బాటిళ్లను అప్ నందు స్కాన్ చేసి మాత్రమే అమ్మాలని, అలాగే షాప్ కు వచ్చిన కస్టమర్లకు ఎక్సైజ్ సురక్ష అప్ పైన అవగాహన కల్పించాలని తెలియచేసారు. అలాగే మద్యం షాప్ లలో ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మాలని,ఎక్కడైనా బెల్టు షాప్ లు ఏర్పాటు చేస్తే సమాచారం ఇవ్వాలని, అసిస్టెంట్. ఎక్సైజ్ సుపెరిండెంట్ ప్రసాద్ రెడ్డి, జి. రఘు పాలకొల్లు తెలియచేసారు. ఈ సమావేశం ఎస్సై పి.మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం







- పరిశ్రమల ఏర్పాటు తోనే ప్రగతి సుసాధ్యం
- నియోజకవర్గ అభివృద్ధి , ఉద్యోగ అవకాశాల కొరకే ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం
- ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడం దుర్మార్గ చర్య
- పొందూరు మండలంలో ఓ పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేస్తా
- కూటమి హయంలో పరిశ్రమ హబ్ గా మారనున్న విశాఖ
- యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక సిస్టమ్ కళాశాల ఆవరణంలో ఆడపిల్ల సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల ఉచిత శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్,సచివాలయం మహిళా పోలీస్ మడ్డి లావణ్య ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు వల్లనే ప్రగతి సుసాధ్యమని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం తో పాటు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టనున్నామని తెలిపారు. పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేయడం మానుకోవాలన్నారు.నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న వారిని చరిత్ర క్షమించదన్నారు.తమ ఉనికిని చాటుకొనేందుకే కొన్ని అవాంఛనీయ శక్తులు ఉద్యమాలు నిర్వహించడం దారుణమని దుయ్యబట్టారు.ఈ ప్రాంత ప్రగతిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సోలార్ మేకింగ్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రవికుమార్ తెలియజేశారు. వీటితో పాటు అతిపెద్ద జాబ్ మేళాను కూడా ఏర్పాటు చేయించగలమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం పరిశ్రమల హబ్ గా మారుతోందన్నారు. ఎంతో మంది నిరుద్యోగవంతులకు కమ్యూనికేషన్ స్కిల్స్ లేనందున ఉద్యోగాల్లో ఎంపిక కాలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆడపిల్లల సేవా సొసైటీ అధ్యక్షురాలు మడ్డి లావణ్య ముందుకు వచ్చి తన సొంత డబ్బుతో 38 రోజుల పాటు యువతీయువకులకు శిక్షణనిప్పించడం స్వాగత పరిణామమని అన్నారు.ఈ సందర్భంగా లావణ్య సేవా నిరతిని కూన అభినందించారు. అలాగే ఉచిత వసతిని కల్పించిన సిస్టం కళాశాల కరస్పాండెంట్ ఎం. మోహనరావు ఉదారతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మడ్డి లావణ్య మాట్లాడుతూ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే నైపుణ్యత అత్యంత అవసరమన్నారు. ఈ నేపథ్యంలో రానున్న పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని నిపుణులచే 38 రోజుల పాటు ఉచిత శిక్షణ ను అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ అనేది కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే ఉద్యోగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ పొందిన వారికి తమ ఆడపిల్ల సేవా సొసైటీ తరపున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని , జాబ్ మేళాల నిర్వహణ వివరాలు తెలియజేయడం వంటివి నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు , స్థానిక సర్పంచి రేగిడి లక్ష్మి, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, మండల మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,పి. ఎ. సి. ఎస్ అధ్యక్షులు వండాన మురళి,టిడిపి మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శిబలగ శంకరభాస్కర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,దండా రవి,ఎ.రంగారావు,ఎ.అనూష,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు,మద్దెల శ్రీనివాస్, సిస్టం కళాశాల కరస్పాండెంట్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





**బద్వేల్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు బద్వేలు పట్టణంలోని పోరుమామిల్ల రోడ్డులోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో బుధవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం సరస్వతి శిశు మందిరం సెక్రటరీ పెద్ది సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సరస్వతి శిశు మందిరం గౌరవ అధ్యక్షులు కె,వి సుబ్బారావు,దద్ధం వెంకటేశ్వర్లు (డి,వి) కొండపల్లి సుభాష్,ఆవుల చిన్ని వల్లం కొండు వెంకటరమణ తో పాటు పలువురు శిశు మందిరం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం పలువురు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత 91,వ జయంతిని పురస్కరించుకుని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్‌కలాం భారత అణురంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. అలాగే ఆయన రాష్ట్రపతిగా దేశానికి సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి యువత ప్రతి ఒక్కరు డాక్టర్ అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి వారికి ఆదర్శంగా నిలవాలన్నారు,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గురు కాఫీ కేఫ్ యజమాని రాచకొండు సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 20 కిలోల కేకును కట్ చేసి పలువురు చిన్నారులకు తినిపించారు, అనంతరం విద్యార్థులకు స్వీట్స్, తినుబం డారాలను వారి చేతుల మీదుగా అందజేశారు, అలాగే విద్యార్థులకు పలకలు బలపాలు, పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ నోట్ బుక్స్ తో పాటు పలు రకాల విద్యా సామాగ్రిని సుబ్బరాయుడు చేతుల మీదుగా అందజేశారు, ఇదుకు సహకరించిన సుబ్బరాయుడును శాలువాతో పలువురు సత్కరించి వారిని అభినందించారు,ఈ కార్యక్రమంలో ఏపీయూ జెడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఈగ సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ వెలవర్తి సుబ్బారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, బ్రహ్మ దేవుని యర్రం రెడ్డి, బిజెపి నాయకులు సుధాకర్, స్వప్న వైన్ షాప్ రవిశంకర్, నరసింహులు యాదవ్, చిన్న, పత్తి పుష్పలత, మరియు పలువురు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి నిర్వహణ







**రాయచోటి అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు భారతరత్న, మాజీ రాష్ట్రపతి, “మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా” డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్రీ జి. మనోజ్ కుమార్ మాట్లాడుతూ, “ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, పట్టుదల, కష్టపడి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని” పేర్కొన్నారు. అబ్దుల్ కలాం గారి జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణాత్మకమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు.శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, “డాక్టర్ కలాం సాధారణ కుటుంబంలో పుట్టి అత్యున్నత పదవిని అధిరోహించడం ఆయన జీవితంలోని గొప్ప సందేశం” అని అన్నారు. మానవతా విలువలు, కృషి, శ్రమపట్ల విశ్వాసం కలాం గారి వ్యక్తిత్వంలో ప్రతిబింబించాయని పేర్కొన్నారు. భారతదేశాన్ని శాస్త్రసాంకేతిక రంగంలో కొత్త దిశగా తీసుకువెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని, విద్యార్థులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, “అబ్దుల్ కలాం గారిలా కలలు కనడం, వాటిని సాధించడానికి కృషి చేయడం ప్రతి విద్యార్థి ధ్యేయం కావాలి” అని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ, “ఓటమి అనేది గెలుపు వైపు నడిపించే మొదటి అడుగు. ప్రయత్నం ఆపకపోతే గెలుపు ఖాయం” అని విద్యార్థులను ప్రేరేపించారు.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కళాశాలలో వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. అనంతరం ముఖ్య అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధికి కృషి


పలు పార్కులను పరిశీలించిన కమిషనర్





**బాపట్ల అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణంలో పార్కుల అభివృద్ధికి కృషి జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి, రఘునాథరెడ్డి తెలిపారు,బుధవారం వివేకానంద కాలనీ పెయింటర్స్ కాలనీ పార్కుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్‌లో జరుగుతున్న మట్టి పనులు, మొక్కల ఏర్పాటు, ఫెన్సింగ్, లైటింగ్,నడక మార్గాల నిర్మాణం పనులు జరుగుతున్న తీరు తెన్నులపై దృష్టి సారించారు . పార్క్‌ను ప్రజల అవసరాలకు అనుగుణంగా సుందరంగా తీర్చిదిద్దాలని సంబంధిత ఇంజినీర్లకు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు.అవకాశం ఉన్న ప్రతి కాలనీలో పచ్చదనం పెంపొందించడానికి బాపట్ల మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. పార్కులు ప్రజలకు కేవలం వినోద ప్రదేశాలు మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవనానికి ప్రేరణ స్థలాలు కూడా. అందుకే ప్రతి పార్కును సక్రమంగా అభివృద్ధి చేసి, అందరికీ చేరువచేయడం మున్సిపల్ పరిపాలన యొక్క ముఖ్య లక్ష్యం అని కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్‌తో పాటు, డి ఈ కృష్ణారెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ, మున్సిపల్ ఇంజినీర్లు మరియు పార్క్ అభివృద్ధి విభాగ సిబ్బంది పాల్గొన్నారు.పట్టణ ప్రజలు పచ్చదనాన్ని పరిరక్షించడంలో భాగస్వామ్యం కావాలని, పార్కులను పరిశుభ్రంగా ఉంచి వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా పబ్లిక్ హెల్త్ విభాగం వారితో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం సమీక్ష నిర్వహించారు.



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి శానిటేషన్ కార్యదర్శి వారి సచివాలయ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో మెరుగైన మార్పు చూపించాలని, అలాగే నగరంలో రాబోవు ఆరు నెలల లోపల పారిశుధ్యం నిర్వహణలో మార్పు కనపడాలని సిబ్బందిని ఉద్దేశించి హెచ్చరించారు. అందుకుగాను అవసరమైన కార్యాలయం ద్వారా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్స్ ఇంకా రూ.30 కోట్లు వసూలు చేయాల్సి ఉందని, వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపి వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉన్నారని, అవసరమైన వారు 0861- 2356777, 0861- 2316777 నెంబర్లను సంప్రదించి అవసరమైన సహాయాన్ని పొందాలని కమిషనర్ సూచించారు.కావలి పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, ఫాగింగ్, కాలువల డీసిల్టేషన్ మొదలగు విషయములపై కావలి పురపాలక సంఘ శానిటరీ ఇన్స్పెక్టర్ బషీర్ పి.పి.టి ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ యస్.ఈ. రామ్ మోహన్ రావు, హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఈ. ఈ. రహంతు జానీ,టి.పి.ఆర్.ఓ.వాసు బాబు ,సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, నెల్లూరు జిల్లా.



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు నగర పరిధిలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, నెల్లూరు లో, నగరంలోని బార్లు మరియు మద్యం షాపుల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అన్ని షాప్/బార్ యజమానులు మరియు నౌకర్నామా లైసెన్సీలకు, తమ వద్ద మద్యం అమ్మకాలు జరిపేటప్పుడు తప్పనిసరిగా “.” యాప్ ద్వారా మద్యం బాటిళ్లను స్కాన్ చేసి అమ్మకాలు జరపవలసిందిగా సూచించబడింది. స్కాన్ చేయకుండా బాటిళ్లను విక్రయించడం పూర్తిగా నిషేధించబడిందని స్పష్టంగా తెలియజేశారు. అలాగే, బెల్ట్ షాపులు నిర్వహించడం లేదా బెల్ట్ షాపులను ప్రోత్సహించడం నేరం అని, అలాంటి చర్యలు గుర్తించిన పక్షంలో లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు మరియు మద్యం కొనుగోలు చేసే వినియోగదారులు కూడా “” యాప్ ద్వారా బాటిల్ వివరాలను చెక్ చేసుకునే అవకాశం ఉన్నదని, దీని ద్వారా కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టవచ్చని తెలియజేశారు. ప్రజలు కూడా ఈ యాప్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. రమేష్ బాబు గారు, సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీ ఎస్. ప్రభాకరరావు, శ్రీ డి. శ్రీధర్, శ్రీ జె.కె.వి.ఎన్. మురళీ కృష్ణ మరియు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి, ఉప కమిషనర్ శ్రీ ఎం. గారు (పేరు చేర్చవలసినది) స్టేషన్‌ను ఆకస్మికంగా పరిశీలించి, అక్కడి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం, లక్కీ వైన్ షాప్, నెల్లూరు ను సందర్శించి, రిటైలర్ మరియు వినియోగదారులు యాప్ వినియోగం చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సమావేశం ద్వారా శాఖ అధికారులు సురక్షా యాప్ వినియోగం ద్వారా పారదర్శకత, బాధ్యతాయుతమైన వ్యాపారం, మరియు నకిలీ మద్యం నివారణ లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.

# గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ తరాలకు నాయకుడుభవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచిన నాయకుడు శ్రీ నారా లోకేష్ గౌరవముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు మైక్రోసాఫ్ట్ ని అమెరికా నుండి హైదరాబాదు కి తీసుకొచ్చారు నేడు విద్యా ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు గూగుల్ ని అమెరికా నుంచి విశాఖపట్నం తీసుకొచ్చి సువర్ణాచ్ఛ రా లతో లిఖించిన చరిత్రను మళ్లీ తిరిగి రాశారు గూగుల్ తో ఆంధ్రప్రదేశ్ చేసుకున్న ఒప్పందం చరిత్రలో ఒక మైలురాయి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి గౌరవ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు**



**రాయచోటి అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** గూగుల్ స్థాపించిన ఆసియాలోనేపెద్ద ఏ ఐ డేటా సెంటర్ ను విశాఖపట్టనానికి తీసుకువచ్చిన కృషిలో తండ్రికి తగ్గ కొడుకుగా కాకుండా తండ్రిని మించిన గొప్ప కొడుకుగా గౌరవనీయులైన శ్రీ నారా లోకేష్ బాబు గారు చరిత్ర సృష్టించారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విడుదల సమావేశంలో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం గూగుల్ తో చేసుకున్న ఎం ఓ యు ఒక చరిత్రాత్మక మని గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యక్రమాలు ఆరంభిస్తే భారతదేశ ఏ ఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందుతుందని తెలిపారు సీఎం చంద్రబాబు గారి దిశానిర్దేశంలో మరియు ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ గారి ఆ విశ్రాంత కృషితో కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఆంధ్ర ప్రదేశ్ కి గూగుల్ మరియు టిసిఎస్ .ఎ సెంచర్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలన్నీ కూడా ఆంధ్ర రాష్ట్రానికి రావడానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు వైటీ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి పై ఉన్ననమ్మకంతో క్యూ కడుతున్నారని తెలియపరిచారు ఏ ఐ డేటా సెంటర్ పూర్తయితే మొదటి సంవత్సరంలో 1 80000 మందికి ఉద్యోగ ఉపాధి దొరుకుతుందని తెలియపరిచారు గూగుల్ సంస్థ వారు ఏఐ డేటా సెంటర్ కు పెట్టే మొత్తం ఖర్చు ఒక లక్ష 33 వేల కోట్లు రూపాయలు అవుతుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు గూగుల్ సంస్థ మధ్య ఆసియాలోనే మొట్టమొదటి 1.. గిగా వాట్ హైపర్స్కల్ డేటా సెంటర్ స్థాపించడం వల్ల ఇది రాష్ట్ర ఐటీ రంగానికి గణనీయమైన బలాన్ని చేకూర్చబోతుందని తెలిపారు

# మోడీ సభను జయప్రదం చేయండి....



పిలుపునిచ్చిన టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ ,

4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టీ నాగరాజు........



**చాగలమర్రి, అక్టోబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయాలని చాగలమర్రి మండల కూటమి ప్రభుత్వ నాయకులు న్యూ బిల్డింగ్స్ కాలని వాసులకు టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టీ నాగరాజు బుధవారం పిలుపునిచ్చారు.జెట్టి కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి తరలిరావాలన్నారు.జెట్టి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి , పవన్ కళ్యాణ్, భారత జనతా పార్టీ పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. తొలిసారిగా జీఎస్టీ సభను కర్నూలు వేదికగా ఏర్పాటు చేసినందున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మోడీ సభను జయప్రదం చేయండి.......

పిలుపునిచ్చిన టీడీపీ నాయకుడు చాగలమర్రి టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ .......



**చాగలమర్రి, అక్టోబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయాలని చాగలమర్రి మండల కూటమి ప్రభుత్వ నాయకులు చాగలమర్రి మండల ప్రజలకు బుధవారం పిలుపునిచ్చారు.కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి తరలిరావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి , పవన్ కళ్యాణ్, భారత జనతా పార్టీ పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.కామిశెట్టి మధుసూధన్ రావు మాట్లాడుతూ తొలిసారిగా జీఎస్టీ సభను కర్నూలు వేదికగా ఏర్పాటు చేసినందున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఎలాంటి అక్రమాలు జరగలేదు

తహసిల్దార్ వెంకటేశ్వర్లు



**రామాపురం అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** రామాపురం మండలం కసిరెడ్డీ గారి పల్లి గ్రామం సర్వేనెంబర్ 841 లో 3-61 లో కడప నగరానికి చెందిన బాల గురవయ్య తన భూమిలో అదే గ్రామానికి చెందిన రేఖం మనోజ్ కుమార్ ఆక్రమించుకున్నట్లు కథనాలు వచ్చాయని తాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు సర్వే నెంబర్ 839లో డాబా దుకాణాల సముదాయం రేఖం మనోజ్ కుమార్ పేరు మీద ఉన్నాయని బాల గురవయ్య సంబంధించిన సర్వేనెంబర్ 841లో ఎలాంటి ఆక్రమణ జరగలేదని ఈ భూమి విషయంకోర్టు పరిధిలో ఉందనితాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. విషయంపై రేఖం శ్రీమన్నారాయణ విలేకరులతో మాట్లాడుతూ మా భూమిలోన డాబా దుకాణ సముదాయాన్ని నిర్మించుకున్నానని ఒకరి భూముల్లోకి పోవాల్సిన అవసరం నాకు లేదని ఆయన తెలిపారు కడపకు చెందిన బాల గురవయ్య అనే వ్యక్తి ఇలాంటి అసత్య ప్రచారాలు చేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## గూగుల్ డేటా సెంటర్ సరే - నాటి ఒప్పంధంలో భాగమైన ఐటీ బిజినెస్ పార్కు ఎక్కడ?

అయ్య సిఎం గారు వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి




**రాయచోటి అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** అదానీ మధురవాడ సమీపంలో డేటా సెంటర్ పార్కుతో పాటు బిజినెస్ పార్కు, ఐటీ సంస్థ, స్కిల్ యూనివర్సిటీ, రిక్రియేషన్ సెంటర్లు ఏర్పాటు చేసేలా నాటి జగన్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దానీ డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన లే అవుట్ ప్లాన్‌కు వీఎంఆర్‌డీఏ అనుమతులు మంజూరు చేసింది. డేటా సెంటర్ పార్క్, ఐటీ బిజినెస్ పార్కు, నైపుణ్యాభివృద్ధి వర్సిటీ నిర్మాణాలకు మధురవాడ సర్వే నంబర్ 409లో ఎకరానికి రూ.కోటి చొప్పున 130 ఎకరాలను నాటి ప్రభుత్వం కేటాయించింది. 82 ఎకరాల్లో 200 మెగావాట్ల సామర్థ్యంలో డేటా సెంటర్ పార్కు, 28 ఎకరాల్లో ఐటీ బిజినెస్ పార్కు, 11 ఎకరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, 9 ఎకరాల్లో రిక్రియేషన్ పార్కు ఏర్పాటు చేసేలా నాటి ప్రభుత్వం ఆమోద ముద్రవేసింది. డేటా సెంటర్ వలన యువతకు ఉపాధి పెద్దగా ఏమీ ఉండదు కాబట్టి , సుమారు 87 వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ డేటా సెంటర్ వలన కేవలం 200 మందికి మాత్రమే ఉపాధి దొరుకుతుంది కాబట్టి, జగన్ ప్రభుత్వం నాడే డేటా సెంటర్ తో పాటుగా ఐటీ బిజినెస్ పార్కు, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, రిక్రియేషన్ పార్కు ఏర్పాటు చేసేలా ఒప్పందం చేసుకుంది.అయితే నేడు ఆ ఒప్పందంలో భాగంగా విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఆదానీ గుగుల్ పాట్నర్షిప్ డేటా సెంటర్ తో పాటు గత ఒప్పనంలో భాగమైన ఐటీ బిజినెస్ పార్కు, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, రిక్రియేషన్ పార్కు ఏర్పాటు చేస్తునట్టు ఎక్కడ చెప్పడంలేదు. ముఖ్యమంగా ఐటీ బిజినెస్ పార్కు వస్తేనే ఎక్కువ మంది యువతకి ఉపాది కలుగుతుందే తప్ప ఒక్క డేటా సెంటర్ తోనే ఉపాది దోరికే అవకాశాలు తక్కువ. మరి నేటి కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం చేసుకున్న ఓప్పందంలో భాగమైన, అసల యువతకి ఉపాది అవకాశాలు లభించే ఐటీ బిజినెస్ పార్కు, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, రిక్రియేషన్ పార్కులను పక్కన పెట్టి అదలు ఉపాది అవకశాలు తక్కువగా ఉండే డేటా సెంటర్ మాత్రమే ముందుకు తెచ్చి ఎవరికి మేలు చేస్తునట్టు. హైదరాబాద్ కి ఏమో ఉద్యోగాలు దండిగా దోరికే గూగుల్ క్యాపస్లు , మనకేమో ఉద్యోగాలు స్వల్పంగా ఉండే డేటా సెంటర్లు కానీ ఇదే మహాద్బుతం అంటు ఎల్లో ఎకో సిస్టం ప్రజలని మభ్యపెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తుంది. కూటమికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే యువతికి ఉద్యోగాలు దోరికే ఒప్పందంలో భాగమైన ఐటీ బిజినెస్ పార్కును కూడా వెంటనే ఆదాని చేత ప్రారంభించాలి అంతే కానీ గూగుల్ అనే బ్రాండ్ పేరుతో ప్రజలని ముఖ్యంగా యువతని మోసం చేయటం హర్షనీయం కదా అని అన్నారు.

## టపాసుల విక్రయదారులకు ఫైర్ సేఫ్టీ సూచనలిచ్చిన 2 టౌన్ సిఐ



**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 15 కడప జిల్లా ప్రతినిధి** టపాసుల విక్రయదారులు ఫైర్ సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించాలని టూ టౌన్ సిఐ సదాశివయ్య సూచించారు. బుధవారం స్థానిక మోడంపల్లి బైపాస్ రోడ్డు లోని ఫైర్ క్రాకర్స్ షాపు యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టపాసుల దుకాణాలలో మంటలను ఆర్పే యంత్రాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు మంటలు చెలరేగకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కోవూరు మండలం పడుగుపాడు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యం.



**అక్టోబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి** )సుమారు 40 సం" గల వ్యక్తి.. గుర్తుతెలియని రైలు ఢీకొని మృతి. రైల్వే యార్డ్ సమీపంలో ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తించిన పోలీసులు. ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ పై మసీరా,అబ్దుల్ అనే పేర్లను గుర్తించిన రైల్వే పోలీసులు. ప్రమాదవశాత్తు జరిగినదా లేక ఆత్మహత్య అని పోలీసుల విచారణ తెలియాల్సి ఉంది.

## కరెంట్ షాక్ తో చనిపోయిన బీహార్ కూలీల కటుంబాలను ఆదుకోవాలి

**సిమెంట్ ఇటుకుల తయారీ నిర్వాహకుడిపై పోలీసు కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపించాలి**

**చనిపోయిన కూలీల కటుంబాలకు ఆర్థిక చేయూత నివ్వాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో)** పిటియం మండలం కందుకూరులో బుధవారం ఉదయం ఇటుకుల తయారీ కేంద్రం లో కరెంటు షాకు కు గురై ప్రాణాలు పోగొట్టుకున్న బీహార్ రాష్ట్ర కూలీలు షహానీ,ఇంద్రెసహానీ కుంటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత నివ్వాలని, ఇటుకల తయారీ కేంద్రం నిర్వహణడుపై పోలీసు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అద్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మొలకలచెరువు కు చెందిన ఇటకులు తయారు కేంద్రం నిర్వాహకుడు రాజశేఖర్ వద్ద బీహార్ కూలీలు నాలుగు నెలలుగా పనులు చేస్తున్నారని తయారీ కేంద్రం వద్ద నిర్వాహకుడు నిర్లక్ష్యం కారణంగానే కూలీల విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు .పొట్ట కూటి కోసం బీహార్ రాష్ట్రం నుండి రాష్ట్ర నుంచి కూలీ పనులు చేయడానికి వచ్చిన కార్మికులు కిటుకులు తయారీ నిర్వాహకుడు నిర్లక్ష్య వైఖరితో విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయారన్నారు .ఇటువంటి కేంద్రాలను కార్మిక శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టడం లేదు. కనీసం వారి పేర్లు నమోదు చేయడం వంటి ప్రాథమిక పనులను కూడా కార్మికశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా వారితో పనిచేయించుకునే సంస్థలు, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో మెరుగైన వైద్యం చేయించడం గానీ, ప్రమాదంలో చనిపోయిన సందర్భంలో నష్టపరిహారం ఇవ్వడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూత నివ్వాలని నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు కోల్పోపడానికి కారణమైన నిర్వాహకుడిపై పోలీసు, కార్మిక శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

.కలెక్టర్ కీర్తి చేకూరి



**కొవ్వూరు/తాళ్లపూడి/అక్టోబర్ 15, ప్రజాజ్యోతి న్యూస్** జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతు నీరుకొండ సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులనుకలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో 12 ఎకరాల్లోచెరకు, బొప్పాయి, అరటి, పసుపు, కంద, డ్రాగన్ ఫ్రూట్, జామ మొక్కలను సాగు చేయడం అభినందనీయమని, పలువురికి ఆదర్శం అని తెలిపారు. జిల్లాలో మొత్తం 43 వేల ఎకరాల్లోప్రకృతివ్యవసాయం జరుగుతోందని, అందు లో 2300 మంది రైతులు పూర్తి స్థాయిలో ప్రకృతి పద్ధతు లను అనుసరిస్తున్నారని చెప్పారు. అలాగే 18 డ్రోన్ల టెక్నాలజీ ద్వారా 7800 మంది రైతులు 10600 ఎకరాల్లో కషాయాలు వాడుతూ పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆవుపేడ, మూత్రం ద్వారా జీవామృతంతయారీ, మల్చింగ్, లింగాకర్షణ బుట్టల వాడకం వంటి ప్రకృతి పద్ధతులపై కలెక్టర్ రైతులతో చర్చించారు. ఈ సందర్శనం చాలా సంతృప్తికరంగా ఉందని తెలిపారు.ఏక్కడైనాసంస్కరణలు తొలి అడుగుతో సాధ్యం అవుతుందని, ఆ దిశలో కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జున రావు, హెచ్.ఓ. డి. సుధీర్ కుమార్ (కొవ్వూరు), ఏపిసిఎన్ఎఫ్ డీపీఎం బి. తాతారావు, అదనపు డీపీఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడి చింతల శ్రీనివాస్, ఏఓ ఎ. గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# అనంతగిరి మండలంలోసెటిల్మెంట్లు. దందాలు.భూకబ్జాలు.

పెట్రేగిపోతున్న భూకబ్జాకోర్లు.
భయం గుప్పెట్లో గిరిజన ప్రజానీకం.
ప్రశ్నిస్తే అత్యా బెదిరింపులు.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అంటేనే శాంతికి నిలయం ఇలాంటి మండలంలో నేడు భూ బకాసురులు. భూ కబ్జాకోరులు తయారై చొరబడి అమాయక గిరిజన ప్రజానీకానికి భయభ్రాంతులకు గురిచేస్తూ గుండాయిజం చలాయిస్తు న్నారనే ఆరోపణలు ప్రజల నుండి తీవ్రంగా వినిపిస్తున్నాయి. భీంపోలు. గుమ్మ కోట. గరుగుబిల్లి. ఎన్. ఆర్. పురం.రొంపల్లి గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో వేలాది ఎకరాల విలువైన భూములు గిరిజనులు కలిగి ఉండటం లక్షల్లో భూమివిలువ పెరగడంతో అమాయక గిరిజనుల భూములను ఏదో విధంగా మాయ మాటలు చెప్పి బెదిరించి భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా మండలంలో ఒక భూకబ్జాముఠా ఏర్పడిందని నిత్యం సమస్యలు సృష్టించి దందాలు.భూకబ్జాలు సెటిల్మెంట్లు చేస్తూ దోచుకున్న సొమ్ముతో విలాసంగా తిరుగుతు న్నారనే ఆరోపణలు చాలా బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికేఅనేక మంది గిరిజనలభూములను కబ్జా చేసి దొంగ రికార్డులు సృష్టించి మైదాన ప్రాంత వ్యాపారులకు విక్రయాలు జరిపి ఉన్నారని గిరిజన రైతులు చెప్పున్నారు.మండల చరిత్రలో ఇటువంటి భూదోపిడి లేదని కొత్తగా దోపిడీలు మొదల య్యాయనిభూధోపిడి వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జరిగిన అన్యాయాన్ని బయటకు చెబితే బెదిరింపులు వస్తున్నాయని దీంతో ఏమి చేయలేక మౌనంగా ఉండవలసిన పరిస్థితి గిరిజన ప్రజానీకానికి ఏర్పడుతుందని లోలోపల ఆవేదన చెందుతున్నట్లు ప్రజా జ్యోతి దినపత్రికకు అందిన సమాచారం ప్రజా జ్యోతి దినపత్రిక ద్వారా ప్రజలకుతెలియపరచు సమాచారం మీకుజరుగుతున్న అన్యాయాలు. అక్రమాలు దందాలు గూర్చి ఆధారాలతో సహా అనంతగిరి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదులు చేయండి ఎన్నాళ్లు మౌనంగా ఉంటారుపోరాడితే పోయేదేమీ లేదు. ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోకపోతే పత్రిక ల ముందుకు వచ్చి జరుగుతున్న అన్యాయాలపై మాట్లాడండి ఇంతవరకు ఏభూబాధితుడు జరిగిన అన్యాయాలపై బహిరంగ మాట్లాడిన దాకాలు లేవు అందుకే మీ సమస్యనుమీరు పరిష్కరించు కోలేని పరిస్థితి ఏర్పడుతుంది ముమ్మాటికి ఇది మండల ప్రజలు గమనించాలి మీ సమస్యలను మీ బాధలను ప్రభుత్వానికి తెలియపరచడమే పత్రిక లలక్ష్యం.

# ప్రతి రైతు పట్టు సాగు పై దృష్టి పెట్టండి

మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి ఏ డి రాధా




**రామాపురం అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** మల్బరీ సాగుప్రారంభించే ముందు మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని పట్టు పరిశ్రమ శాఖ ఏడి రాధా అన్నారు .మండలంలోని రైతు భరోసా కేంద్రం లో బుధవారం మల్బరీ సాగు చేసే రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.రైతు మల్బరీ మొక్కలు ఒక ఎకరం భూమి లో నాటితే ప్రభుత్వం జనరల్ రైతులకు 22,500 రూపాయలు. ఎస్సీ ఎస్టీ రైతులకు 27 వేల రూపాయలు ఇస్తామన్నారు. అలాగే పట్టుపురుగుల పెంపకం షెడ్డు కు 50ఇ20 జనరల్ రైతులకు 3, 37,500 .ఎస్సీ ఎస్టీ రైతులకు 4,0 5000. అలాగే30ఇ20 షెడ్ కు జనరల్ రైతులకు 2, 43,750. ఎస్సీ ఎస్టీ రైతులకు 2, 92,500 రూపాయలు ప్రభుత్వము ఇస్తుందన్నారు. అలాగే నేత్రికలకు. తట్టలకు56,250. ఎస్సీ ఎస్టీ రైతులకు 67,500 రూపాయలుఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇదంతా కూడా సిల్క్ సమగ్ర పథకం కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మల్బరీ సాగు చేసే రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .అనంతరం పట్టు పరిశ్రమ శాఖ శాస్త్రవేత్త రమ్య మాట్లాడుతూ మల్బరీ సాగు చేసే ప్రతి రైతు రసాయన ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలనీ అన్నారు.ట్రీ పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఆకుల నాణ్యత దిగుబడి మెరుగవుతుందని ఆన్నారు.కీటకాలు వ్యాధుల నివారణకు వేపనూనె వినియోగించాలనీ .డ్రిప్ సించన వాడకం ద్వారా నీటి పొదుపు సాధించవచ్చునని తెలిపారు.పట్టు పురుగు పెంపకం సమయంలో ఉష్ణోగ్రత, ఆర్ద్రత నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలనీ లైమ్ మరియు విజయత వాడకాన్ని సక్రమంగా పాటించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి పట్టు పరిశ్రమ సిబ్బంది నాగ సుబ్బరాయుడు, పట్టు రైతులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంకి ఘనంగా నివాళులర్పించిన వైకాపా నాయకులు



**గుంతకల్లు అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంతకల్లు పట్టణంలోని 60 అడుగుల రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి పేదరికమును తన పట్టుదల దీక్షతో జయించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం, వీధి దీపాల కింద చదువుకుంటూ తాను చిన్నతనంలోనే కన్న కలలను సాకారం చేసుకోవడానికి అర్హనీయలు కష్టపడి తన భవిష్యత్తును అందరికీ ఆదర్శప్రాయంగా మార్చి చూపించిన గొప్ప దార్శనికుడు అబ్దుల్ కలాం అని ఆయన మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బాబన్న,గుంతకల్లు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్,ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఎం.రెహమాన్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బాబురావు,బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు రంగనాయకులు, ఎస్టి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు కొనకొండ్ల అంజి, ఐటీ వింగ్ నియోజకవర్గం అధ్యక్షుడు సూర్య రెడ్డి,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నల్లన్న, ఉపాధ్యక్షులు రాజశేఖర్, బూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు జన్నే మస్తాన్, మున్సిపల్ వింగ్ జనరల్ సెక్రటరీ వీరన్న,9వ వార్డ్ ఇంచార్జ్ మహమ్మద్ హుసేన్, బిసి సెల్ మండల ఉపాధ్యక్షు డు మురళి,గ్రీవెన్స్ సెల్ మండల అధ్యక్షులు వెంకటేష్, యువజన విభాగం పట్టణ ఉపాధ్యక్షులు మహాలింగ, ఫయాజ్ భాష, కార్యదర్శి అనిల్ కుమార్, కమిటీ సభ్యులు మైను,సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షు డు రమేష్, నాయకులు నక్కన దొడ్డిరమేష్, రాము, సుబ్బా రాయుడు, దాదు తదితరులు పాల్గొన్నరు.

# హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**కొత్తకోట, అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** .కొత్తకోట మండలం గుండ్లపల్లి గ్రామ పరిధిలోని 110 వ కిలోమీటర్ దగ్గర ఉన్న హెచ్.ఎన్.ఎస్.ఎస్ పుంగనూరు బ్రాంచ్ కాలువను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలువ ఈరోజు మధ్యాహ్నం తెగిపోయిందని తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్.ఎన్.ఎస్.ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లతో కలిసి కాలువ దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి, నీటి ప్రవాహం ఎటు వెళ్తుందో వివరాలు అడిగారు. ఇంజినీర్లు సమాధానమిస్తూ ం కాలువ నుండి సమీపంలోని చెరువులకు నీటిని మళ్లిస్తున్నామని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, సమీప చెరువులకు నీటిని సురక్షితంగా మళ్లించే ఏర్పాట్లు చేయాలని, వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. హంద్రీనీవా కాలవ సమీప గ్రామాలలోని జెసిబి ట్రాక్టర్ ఓనర్ లను వీఆర్వో, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచు, కొంతమంది కూలీలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి అత్యవసర పరిస్థితులలో ఏ వేళలో అయినా వచ్చేందుకు సిద్ధంగా ఉండే విధంగా తరచుగా సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంకా ఏదైనా ఇలాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసి ఇలాంటి పంట ప్రాణానిష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కాలువకు గండి పడినప్పుడు తాము ఇబ్బందులు పడుతున్నామని త్వరగా బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను గుండ్లపల్లి ప్రజలు కోరగా... దీనికి సంబంధించి ప్రపోజల్ ఉన్నదని త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

## డి పట్టా భూములను సబ్ డివిజన్ చేసి అప్పగించాలని రైతులు వినతి



**తాళ్లపూడి, అక్టోబర్15,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పోచవరంలో గ్రామంలోని 28 మంది పేదప్రజలకు 2005 వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక్కొక్కరికి ఎకరం చెప్పున డి పట్టాలు మంజూరు చేసింది. అయితే పట్టాలు ఇచ్చినా, ఇంతవరకు కొలిచి సబ్ డివిజన్ చేసి అప్పగించకపోవడంతో ఆ భూములు ఆక్రమణలకు గురి అవుతున్నాయన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి కార్యాలయాల చుట్టూ తిరిగి దరఖాస్తు పెట్టుకున్న ఇప్పటి వరకు సమస్యకు పరిష్కారంచూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తమ భూములను సబ్ డివిజన్ చేసి అప్పగించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ (రేషన్ ద బియ్యం ) పట్టివేత



**తాళ్లపూడి, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో పిడిఎస్ (రేషన్ బియ్యం) అక్రమంగా నిల్వ చేశారని సమాచారం రావడంతో సివిల్ సప్లై అధికారులు డీఎస్ఓ పార్వతి, ఏఎస్ఓ నాగాంజనేయులు ఘటన స్థలానికి చేరుకుని సుమారు 1800 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకుని బియ్యాన్ని అక్రమ నిల్వ చేసిన గుర్రాల. పోసి అనే వ్యక్తిపై 6 ఏ కేసు నమోదు చేయడం జరిగిందని సివిల్ సప్లై డి టి. తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పిడిఎస్ బియాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటా మని డీఎస్ఓ తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై డీటీ దివాకర్, వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ





**ఆమదాలవలస,పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో పలు కుటుంబాలను మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. పొందూరు మండలం కితలి గ్రామానికి చెందిన వైస్సార్ పార్టీ నాయకులు సింగురు సూర్యనారాయణ బావ ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ పెదనాన్న అయినటువంటి పప్పల సీతారాం ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన తమ్మినేని సీతారాం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వీటితోపాటు ఆమదాలవలస మండలం కోర్లకోట గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సనపల అన్నాజి మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. అదేవిదంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు పూజారిపేట లో సీపాన బాబూరావు భార్య కృష్ణవేణి గుండెపోటుతో మృతి చెందారు . ఆయా కుటుంబసభ్యులను తమ్మినేని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని , తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డాక్టర్ సి ఆర్ రాజన్ కు కృతజ్ఞతలు తెలిపిన పరాశరేశ్వర స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** పరాశరేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులు మంగళవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, వన్నియ కులక్షత్రియ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సి. ఆర్. రాజన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన పాలక మండలి సభ్యులు తమ ఎన్నికకు సహకరించినందుకు గాను డాక్టర్ సిఆర్ రాజన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై చర్చించారు. పరాశరేశ్వర స్వామి ఆలయానికి మరింత వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని డాక్టర్ సిఆర్ రాజన్ నూతన కమిటీ సభ్యులను అభినందించి, వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.

## క్యాట్ పోటీ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




**రాయచోటి అక్టోబర్ 15 (అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో)** క్యాట్-25 పోటీ పరీక్ష ఫలితాల్లో లెవెల్-2 కు ఎంపికైన 272 మంది విద్యార్థులను కడప జిల్లా డివిజన్ ఎ.జి.యం డి.రమణయ్య, ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా అభినందించారు.స్థానిక ఎస్.యన్. కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ నుండి 16-09-2025 తేదీన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ -25 కు హాజరైన 560 మంది విద్యార్థుల్లో ప్రతి ఇద్దరిలో ఒకరు లెవెల్ -2 కు ఎంపికై మరోమారు తమ ప్రతిభను నిరూపించుకున్నారని,పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య కడప డివిజన్ ఏ.జి.ఎం రమణయ్య మాట్లాడుతూ ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి శ్రీ చైతన్య స్కూల్ రూపొందించిన టెక్నో, మరియు సి-బ్యాచ్ వంటి పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్,మరియు అంకితభావంతో పనిచేసే అధ్యా పకులు కారణమని ఆయన అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com